సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
మంగళవారం 7 మే 2024
పేజీలు : 14

# బిజెపికి భారీ షాక్



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 06): బి ఆర్ ఎస్, బిజెపి సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి సమక్షంలో చేరారు. మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ తీగల కృష్ణారెడ్డి క్యాంపు కార్యాలయంలో కార్పొరేషన్ 19వ డివిజన్ భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్ బైగళ్ల బాలమణి,ఓం ప్రకాష్ జిల్లెలగూడ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సరూర్నగర్ మండల మాజీ ఎంపీటీసీ బొబ్బిలి కిరణ్ గౌడ్, సిద్దాల దశరథం ఆధ్వర్యంలో దాదాపు 100 మంది యువకులు భారతీయ జనతా పార్టీ, భారత రాష్ట్ర సమితి పార్టీల నుండి మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ... నిరుపేదలకు ఎల్లవేళ అండగా ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీని అన్నారు. రానున్న పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకుందామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సరూర్నగర్ మండల మాజీ జడ్పిటిసి జిల్లెల్ల నరేందర్ రెడ్డి, సరూర్నగర్ మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సిద్దాల దశరథ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# మోడీ అధికారంలోకి రావడం ఖాయం

బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి





శంకరపల్లి మేజర్ న్యూస్ ( మే 6) కేంద్రంలో మళ్లీ మోడీ అధికారంలోకి రావడం ఖాయమని చేవెళ్ల బిజెపి పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నుంచి వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు సోమవారం శంకర్పల్లి మండలంలోని పొద్దుటూరు మాజీ సర్పంచ్ ఏనుగు నరసింహారెడ్డి, కొత్తపల్లి ఎంపీటీసీ శోభా సుధాకర్ రెడ్డి తమ అనుచరులతో బీజేపీ పార్టీలో చేరారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు దేశంలో మొత్తం మోడీ వే నడుస్తుందని రానున్న ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. నేను చేవెళ్ల పార్లమెంట్ స్థానం నుంచి భారీ మెజారితో గెలవడం ఖాయం అని అన్నారు. మోడీతోనే దేశ అభివృఎద్ధి సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. గెలవడం ఖాయమని వ్యక్తం చేశారు. గ్రామా గ్రామాల తిరిగి ప్రచారం ప్రారంభించడం జరిగిందని వివరించారు. గతంలో తాను ఎంపీగా పనిచేసినప్పుడు ఎంతో సేవ చేశానని గుర్తు చేశారు. ప్రజలు మరోసారి అవకాశం కల్పించి సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలోచేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం,బిజెపి రాష్ట్ర నాయకులు పరమేశ్వర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మండల బిజెపి పార్టీ అధ్యక్షులురాములు గౌడ్, మున్సిపల్ బీజేపీ పార్టీ ఇన్చార్జి వాసుదేవ్ , మున్సిపల్ అధ్యక్షుడు సురేష్ నాయకులు నల్ల బుచ్చిరెడ్డి,సురేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్, బిజెపిల హామీలను

# ప్రజలు విశ్వసించేస్థితిలో లేరు

- లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణవ్యాప్తంగా బిఆర్ఎస్ అభ్యర్థులకే అన్నివర్గాల ప్రజల మద్ధతు
- జర్పులతాండ మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్, నాయకులతో కలిసి బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో మాజీ ఎంపిపి జైపాల్‌నాయక్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 06):

కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు గత ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామిలను విస్మరించి నేడు లోక్‌సభ ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు మరోమారు ఉచిత హామిలను ప్రకటిస్తున్నా వాటిని ప్రజలు విశ్వ సించేస్థితిలో లేరని మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్ అన్నారు. దేశంలోని నల్లధనాన్ని వెలికితీసి ప్రతి ఖాతాలో 15లక్షల రూపాయలు జమచేస్తామన్న కేంద్ర ప్రభుత్వం పదేండ్లు గడిచినప్పటికి ఇచ్చిన హామిని నెరవేర్చలేదని, మిగతా 2లో

# గడ్డం రంజిత్‌రెడ్డి వ్యక్తిగత విమర్శలు సరికాదు



- కె.ఎస్ రత్నం నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి
- బీజేపీ గెలుపుకు కృషి చేస్తున్న బీఆర్ఎస్
- నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్

చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 06) ః గడ్డం రంజిత్‌రెడ్డిపై కె.ఎస్ రత్నం వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని, రత్నం విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్ అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి గుడ్ల కంపెనీలో పనిచేశాడని వ్యక్తిగత విమర్శలు చేయడం మంచి పద్దతి కాదని, కె.ఎస్ రత్నం ఇక్రిసాట్‌లో ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేశాడని తెలిపారు. ఇతరుల వ్యక్తిగత విషయాల గురించి మాట్లాడడం సిగ్గుచేటాన్నారు. గతంలో రంజిత్‌రెడ్డి కోసం పనిచేసిన నువ్వు అప్పుడు ఎక్కడి వ్యక్తో తెలియలేదా ఎంత ప్యాకేజీ తీసుకుని పనిచేశావో అందరికి తెలసన్నారు. ప్యాకేజిలు తీసుకుని మాట్లాడితే సరిపోదని, ఆ వ్యక్తి గురించి తెలుసుకుని మాట్లాడాలన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఎక్కడ పుట్టాడు, ఎక్కడ పోటీ చేశాడో తెలియదా.... వారణాసి నుంచి పోటీ చేసి ప్రధానమంత్రి అయ్యాడని, ఇందిరాగాంధీ మెదక్ నుంచి, పీవీ నర్సింహ్మారావు నంద్యాల నుంచి పోటీ చేసిన విషయం తెలియదా... అని విమర్శించారు. 18 సంవత్సరాలు నిండిన పౌరుడు భారత రాజ్యాంగం ప్రకారం ఎక్కడైన ఎంపీగా పోటీ చేయవచ్చని గుర్తు చేశారు. రంజిత్‌రెడ్డి ఎంతోమంది పేదలను ఆదుకున్నాడని, ఆపదలో ఉన్నవారికి సహాయం చేసిన మంచి వ్యక్తి అని అన్నారు. కె.ఎస్ రత్నం ఎప్పుడు ఏం మాట్లాడుతాడో ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడో తనకే తెలియదని మండిపడ్డారు. చేవెళ్లలో నిర్మించిన స్టేడియం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ నిధులతో నిర్మించిందని, రంజిత్‌రెడ్డి స్టేడియంలో క్రీడాకారులు ఆడుకునేందుకు స్వంత నిధులతో గ్రౌండ్ ఏర్పాటు చేశారన్నారు. బీఆర్ఎస్ బీజేపీ గెలుపు కోసం కృషి చేస్తుందని, ఎమ్మెల్యే కూడా బీజేపీకి మద్దతు తెలుపుతున్నాడని తెలిపారు. దమ్ము, ధైర్యం ఉంటే చేవెళ్లలో బీఆర్ఎస్ నాయకులను పార్టీలు మారకుండా ఆపే దమ్ము ఉందా అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌లో కొత్త,పాత నాయకత్వం ఏమి లేదని, అందరం కలిసికట్టుగా రంజిత్‌రెడ్డి గెలుపుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో పోల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు విరేందర్‌రెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సొసైటి చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి,టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, మండల ఓబీసీసెల్ అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, ఎంపీటీసీ గుండాల రాములు, మాజీ ఎంపీటీసీ పెంటయ్యగౌడ్, నాయకులు కృష్ణారెడ్డి, పడాల రాములు, తాళ్ల సాయికిరణ్‌రెడ్డి ఉన్నారు.

# కల్వకుర్తి ఎమ్మెల్యే కారు- బైక్ ఢీ ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు

## స్వల్పంగా గాయపడిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 06) : మండల పరిదిలోని వెల్‌జాల్ గ్రామ శివారులోని రామాస్ పల్లి మైసమ్మ ఆలయం సమీపంలోని తలకొండపల్లి మిడ్జిల్ ప్రధాన రహదారి మలుపు వద్ద సోమవారం మధ్యాహ్నం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కారు ఎదురుగా వస్తున్న బైక్ ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో తలకొండపల్లి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన పబ్బతి నరేష్ (25) అక్కడికక్కడే మృతిచెందగా పరిషరాములు (35) తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదానికి గురైన కారులో ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే కారు బెలూన్లు ఓపెన్ కావడంతో స్వల్పంగా గాయపడ్డాడు. మిడ్జిల్ మండల కేంద్రం నుండి తమ స్వగ్రామమైన వెంకటాపూర్‌కు బజాజ్ ఫల్సర్ బైక్ టిఎస్ 07జే డబ్ల్యూ 0157నంబర్‌గల బైక్‌పై గ్రామ వైపు వస్తున్న నరేష్, పరుశరాములు ప్రయాణిస్తున్న బైక్, వెల్జాల్ గ్రామంలో ఎన్నికల ప్రచారం బాగంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ ముగించుకుని మిడ్జిల్ వైపు వెళ్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయనరెడ్డి కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. అంబులెన్స్‌కు కాల్ చెసి రప్పించిన ఎమ్మెల్యే దగ్గరుండి గాయపడిన పరుశరాములును చికిత్స నిమిత్తం కల్వకుర్తి సమీపంలోని ప్రవేటు ఎన్నం ఆసుపత్రికి తరలించారు. స్వల్పంగా గాయపడ్డ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని హైదరాబాద్ తరలించి చికిత్స అందించడం జరుగుతుంది. ప్రమాదం జరిగిన సమయంలో ఎమ్మెల్యేయతో పాటు పిఏ, గన్‌మేన్‌లు కారులోనే ఉన్న ఎలంటి ప్రమాదం జరుగలేదు.

## కాంగ్రెస్, బిజెపిల హామీలను

# ప్రజలు విశ్వసించేస్థితిలో లేరు



***మొదటిపేజీ తరువాయి...*** వందరోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి 6 గ్యారెంటీ పథకాలను అమలుచేస్తామన్న తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావిశ్వాసం కోల్పోయి అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నట్లు ఆయన విమర్శించారు. మాడ్గుల మండలం జర్పులతాండ, జంగుతాండ, మక్తతాండలలో సోమవారం భారత రాష్ట్రసమితి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జర్పులతాండ తాజా మాజీ సర్పంచ్ జర్పుల హీరాదేవి, మాజీ ఉపసర్పంచ్ నేనావత్ జైపాల్‌నాయక్, బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జైపాల్‌నాయక్ పాల్గొని తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసీఆర్ హాయంలో జరిగిన అభివృద్ధి, అమలుచేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపిస్తే తెలంగాణకు కేంద్రం నుండి న్యాయంగా దక్కాల్సిన నిధులకై పోరాడి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలు అభివృద్ధికి నోచుకుంటాయని వివరించారు. ఈనెల 13న జరిగే పోలింగ్‌లో ప్రజలంతా బిఆర్ఎస్‌కు మద్దతివ్వాలని మాజీ ఎంపిపి జైపాల్‌నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జర్పుల రవినాయక్, జబ్బార్, సాగర్, దేవుడు, మేరావత్ దీప్లనాయక్ ఆయా తాండాల నాయకులు పాల్గొన్నారు.

## కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీలో గెలిపించండి

### ఎంపీపీ మంద జ్యోతిపాండు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 06): చేవేళ్ళ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ మంద జ్యోతిపాండు కోరారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా,మరోసారి నరేంద్రమోడి ప్రధానమంత్రిని చేయాలనే సంక ల్పంతో సోమవారం మండల పరిధిలోని కందుకూరు గ్రామంలో మండల పార్టీ ప్రధానకార్యదర్శి నిమ్మ అంజిరెడ్డి, జిల్లా నాయకులు దేశం సత్తిరెడ్డి, బీజేపీ నాయకులు మహజన్ సంపర్క్‌లో భాగంగా గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ...పదేళ్ళ కాలంలో ప్రధానమంత్రి నరేంద్రమోడి బడుగు బలహీన వర్గాలకు అనే సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. దేశం సుస్థిరంగా ఉండాలంటే కమలం పువ్వుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లు కోరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి జడ్పీటీసి సంతాపం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 06) : మండల పరిదిలోని వీరన్నపల్లి గ్రామానికి చెందిన కడారి రాములమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాపడుతూ ఆదివారం రాత్రి అకస్మాతికంగా మృతి చెందడం జరిగంది. రాములమ్మ మృతి విషయం గ్రామ నాయకుల ద్వారా తెలుసుకొన్న మీషన్ భగీరత మాజీ వైస్ చైర్మెన్, స్థానిక జడ్పీటీసి, ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ ఉప్పల వెంకటేష్ మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తు తన ట్రస్టు ద్వారా బాదిత కుటుంబానికి 3వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బెక్కిరి జైపాల్ రెడ్డి, నూనె రాఘువేందర్, నూనె ఘర్షణ, మిన్నాలా ఈదమయ్య, పెరుమళ్ళ యాదయ్య, దుబ్బ దేవేందర్, తదితరులు పాల్గోన్నారు.

## ఈ ప్రాంతం అభివృద్ధి జరగాలంటే రంజిత్‌రెడ్డి గెలవాలి

### -అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### -గొల్లగూడ, కేసారంలో కాంగ్రెస్ ప్రచారానికి విశేష స్పందన



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 06) ః చేవెళ్ల ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కేసారం మాజీ సర్పంచ్ కాసుల రమేష్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు వనం లక్ష్మికాంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి తరపున సోమవారం మండల పరిధిలోని గొల్లగూడ, కేసారం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి చేతి గుర్తుకు ఓటేయాలని వేడుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... అధికారంలోకి వచ్చి నాలుగు నెలల్లో చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఆరు గ్యారంటి అమల్లో భాగంగా ఇప్పటికే నాలుగు గ్యారంటిలను అమలు చేసిన ఏకైక సీఎం రేవంత్‌రెడ్డి అని తెలిపారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి సీఎంకి బలం చేకూర్చాలన్నారు. రంజిత్‌రెడ్డి గెలిస్తేనే చేవెళ్ల ప్రాంతం అభివృద్ధి చెందడంతో పాటు అప్ప జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు రోడ్డు పనులు త్వరగా పూర్తవుతాయని వెల్లడించారు. ఈకార్యక్రమంలో స్టార్ క్యాంపెయిన్ సున్నపు వసంతం, చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ గుండాల రాములు, మాజీ ఉపసర్పంచులు టేకులపల్లి శ్రీనివాస్, గంగి యాదయ్య, నాయకులు గౌరీ సతీష్, కృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, కాసుల వెంకటేష్‌గౌడ్, రాజిరెడ్డి, శివారెడ్డి, మాణిక్యం ఉన్నారు.

## ప్రమాదనికి గురైన పరుశురాములు కుటుంబానికి ఆర్థిక సాయం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 06) : మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన బైరపాక పరశురాములు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వాహనం ఢీ కొనన ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురయ్యారు. వెల్దండ మండల కేంద్రంలోని వెన్నమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బైరపాగ పరశురాములును కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్‌లు పరమర్శించారు. బైరపాగ పరుశురాములుకు మేరుగైన చికిత్స అందించడం కోసం తలకొండపల్లి మాజీ సర్పంచ్ పెరుమాళ్ళ లలిత జోతయ్య ద్వారా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో 50 వేల రూపాయలు తక్షణ ఖర్చులకోసం బాదితుని బార్య పద్మమ్మ, కుటుంబ సభ్యులు జంగయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్, టిఆర్ఎస్ ఆమనగల్ మండల నాయకులు వసుప్పుల సాయిలు, ఇటమోని వెంకటేష్, తదితరులు పాల్గోన్నారు.

# పోగొట్టుకున్న బ్యాగు అప్పగింత



మంచాల, మేజర్‌న్యూస్ ( మే 06): బంగారం, నగదుతో కూడిన పోగొట్టుకున్న బ్యాగును అందజేసి ఉపాధ్యాయులు నిజాయితిని చాటుకున్నారు. వివరాలలోకి వెళ్తే మంచాల గ్రామానికి చెందిన గ్యార కృష్ణ స్వాతి దంపతులు తమ దగ్గరి బందువులను హస్పిటల్‌లో పరామర్శించి ఆదివారం రాత్రి 7:30 గంటలకు సమయంలో తిరిగి స్వగ్రామానికి తిరిగి వస్తుండగా తమ బ్యాగును సీతారాంపేట గ్రామ సమీపంలో జార విడుచుకున్నారు. అట్టి బ్యాగును ఉపాధ్యాయులు జాహిర్‌ఆజాద్, సుభాష్‌లు గమనించి ఆ బ్యాగును తెరిచి చూడగా అందులో 3 తులాల బంగారం,నగదు,విలువైన వస్తువులు,పత్రాలు ఉన్నాయని గమనించి అందులో ఉన్నటువంటి ఆధార్‌కార్డులో ఉన్న సమాచారంతో అదే రాత్రి వారి ఇంటికి వెళ్ళి అప్పగించారు. ఆందోళనతో వెదుకుతున్న సందర్భంలో ఇక దొరకదు అనుకున్న ఆ బ్యాగును ఇవ్వడంతో వారి ఆనందానికి అవదులు లేకుండా పోయాయి. కుటుంబ సభ్యులు,గ్రామస్తులు ఉపాధ్యాయులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక మాధ్యమం ద్వారా సమాచారం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ కావలి శ్రీనివాస్‌లు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

# చేవేళ్లలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం :జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 06): కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, చేవేళ్ళ పార్లమెంట్ కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం కందుకూరు మండలం ఆకులమైలారం గ్రామం నుండి వివిధ వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి జంగారెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోని ఆహ్వానించారు. సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ.... తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాలకు 14 స్థానాలు గెలవడం ఖాయమని, చేవేళ్ల పార్లమెంట్‌లో రంజిత్‌రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లను ప్రజలు తిరస్కరిస్తున్నారని పేర్కొన్నారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బహుజనులకు రాజ్యాధికారం రావాలి

● తాగునీరు,సాగునీరు కావాలంటే సారు కారు రావాలి

● బహుజన నాయకులు పాండు ముదిరాజ్



ప్రచారంలో పాల్గొన్న నాయకులు

పూడూరు మేజర్ న్యూస్ (మే 06): గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు పాండు ముదిరాజ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చింతలపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే కాసాని జ్ఞానేశ్వర్ కారు గుర్తుకు ఓటు వెయ్యాలని సూచించారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన అన్నారు. ఆచరణకు సాధ్యం కానీ హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు కళ్యాణ లక్ష్మి /తులం,బంగారం 2 లక్షల రుణమాఫీ,4000 వేల ఆసరా పింఛన్, 2500 మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు ఎక్కడ కనబడడం లేదని మండిపడ్డారు రైతులను ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన రేవంత్ సర్కారుకు తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బహుజన నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, బాల్రాజ్, నర్సింలు, రాములు, లచ్చయ్య, కృష్ణ రెడ్డి, రామ్ లక్ష్మణ్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న కలప లారీ పట్టివేత

● ఎస్ఐ అన్వేష్ కుమార్ రెడ్డి



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 06): ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కలప తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అన్వేష్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. చౌడాపూర్ మండల కేంద్రంలోని అనుమతులు లేకుండా కలప తరలిస్తున్నారనే సమాచారంతో పోలీసులు కలపలారిని పట్టుకొని అనుమతి పత్రాలు అడగగా డ్రైవర్ షాద్ నగర్ వాసి ఎండి నాసీర్ లేవని చెప్పడంతో పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... ప్రభుత్వ నిబంధనలకు విరద్ధంగా వ్యవహరిస్తే ఎంతటి వారినైనా శిక్షిస్తామని హెచ్చరించారు.

# ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయి

● పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

● తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు భూమొల్ల కృష్ణయ్య



ఆటో యూనియన్‌లతో నిరసన తెలుపుతున్న దృశ్యం

వికారాబాద్, మేజర్‌న్యూస్ (మే 06): మహిళలకు ఉచిత బస్సు ప్రయాణనీతో ఆటో కార్మికుల కుటుంబాలను బజారు పాలు చేసిన, కాంగ్రెస్ పార్టీని, కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థులను చిత్తు- చిత్తుగా ఓడిచాలని, తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ (బి ఆర్ టి యు అనుబంధం) ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు టైగర్ భూమోల్ల కృష్ణయ్య తెలిపారు. సోమవారం ఆయన వికారాబాద్ పట్టణంలోని ఆటో యూనియన్ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పిలిస్తే పలికే నాయకుడు, ఆపదలో ఉన్న వారిని ఆదుకునే నాయకుడు, బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి , కాసాని జ్ఞానేశ్వర్ ను కారు గుర్తుపై ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.తెలంగాణ ప్రజలకు అడ్డగోలు హామీలిచ్చి న కాంగ్రెస్ పార్టీ, తప్పుడు ప్రచారాలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వనీ మహిళలు మాకు ఉచిత బస్సు ప్రయాణ కావాలని అడగకున్న,వారికి ఓట్ల కోసం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి మంచిగా బ్రతుకుతున్న ఆటో కార్మికుల కుటుంబాలను, వారీ జీవితాలను చిద్రం చేసిందని ఆవేదనవ్యక్తం చేశారు. ఆటో కార్మికులు, వ్యాపారం లేక, తమ కుటుంబాలు గడవ లేక, ఫైనాన్స్ లు కట్టలేక, పిల్లల చదువులు పీజులు, ఇంటికి రెంట్లు కట్టలేక, అప్పుల పాలై వందలాది మంది ఆటో కార్మికులు ఆత్మ హత్యలు, చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆటో కార్మికులు నాలుగు నెలలు గా ఆందోళన - పోరాటాలు చేస్తున్నా నేటికి వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏలాంటి సహాయం చేయలేదని, ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ, కార్మిక వర్గానికి, అనేక హామీలు ఇచ్చిందనీ, నేటికీ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు గడిచినప్పటికీ ఏ ఒక్క హమిని నెరవేర్చలేదని, విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు నెలకు పదివేల ఆటో కార్మికుల భృతి ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, పోలీసు వేధింపులు ఆపాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ప్రజల్లో, రైతుల్లో, కార్మికుల్లో, ఉద్యోగుల్లో, మహిళల్లో, యువకులల్లో తీవ్రమైన వ్యతిరేకత వచ్చిందని విమర్శించారు. గతంలో బిఆర్ఎస్ కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్న 9 సంవత్సరాల ల్లో ప్రజలకు ఉపయోగపడే అనేక హామీలను, అమలు చేసి, దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్ వన్ రాష్ట్రంగా నిలిపిందని కొనియాడారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలన్నిటికీ కాంగ్రెస్ ప్రభుత్వం, వాటిని అమలు చేయకుండా తుంగలో తొక్కుతుందని, విమర్శించారు.బి ఆర్ ఎస్ పార్టీని మోసం చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులను ఇప్పటికైనా కార్మిక వర్గం ఈనెల 13న జరగబోయే చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని చిత్తు - చిత్తుగా ఓడించాలని తెలిపారు.జిల్లాలో మచ్చలేని నాయకుడు బడుగు బలహీన వర్గాల అభ్యర్థి అయిన కాసాని జ్ఞానేశ్వర్ ను అన్ని వర్గాలు మద్దతు పలికి భారీ మెజార్టీతో గెలిపించాలని కార్మిక వర్గానికి కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఆటో యూనియన్ పట్టణ నాయకులు మహిపాల్ రెడ్డి, మార్ప్యల్, మాణిక్యం, వెంకటయ్య, మరియు ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించండి

● మాజీ ఎంపిటిసి మాలే కృష్ణయ్య గౌడ్



ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ శ్రేణులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 06): చేవెళ్ల బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎంపీటీసీ మలే కృష్ణయ్య గౌడ్ అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి మోసపోయామని మరోసారి కాంగ్రెస్ ను నమ్మకుండా కారు గుర్తుకు ఓటెయ్యాలన్నారు. కేంద్రంలో బిజెపి సంపన్నులకే తప్ప పేద ప్రజల గురించి పట్టించుకునేది లేదన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసే ఏకైక పార్టీ టిఆర్ఎస్ అని చెప్పారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ ను పార్లమెంటుకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బృంగి శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి జెట్టిగల వెంకటయ్య, స్థానిక నాయకులు ఏదుల సత్తయ్య, లక్ష్మయ్య, చాకలి కృష్ణయ్య, అనంతసాగర్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపు ఖాయం

● తమ ప్రాంతవాసి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించుకోవాలి ● వేరే ప్రాంతవాసుని గెలిపించుకుంటే మన ప్రాంతం అభివృద్ధిలో శూన్యం అవుతుంది ● విలేకరుల సమావేశంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్.రత్నం



నవాబుపేట, మేజర్ న్యూస్ (మే 06): పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయమని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్.రత్నం తెలిపారు.సోమవారం మండల కేంద్రం లోని బీజేపీ కార్యాలయం లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రంజిత్ రెడ్డి తన వ్యాపారాలను భూములను కాపాడుకోవడానికి రాజకీయాలలో వచ్చారన్నారు.చేవెళ్ల ప్రజలు నా శ్వాస అంటున్న రంజిత్ రెడ్డి నీకు సేవ చేయాల ని ఉంటే మీ ప్రాంత ప్రజలకు చేయాలని తెలిపారు. కానీ చేవెళ్లలో భూములు ఆస్తులు ఉన్నందున ఇక్కడివి కాపాడుకోవడానికి రాజకీయాలు చేస్తున్నాడన్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి మన చేవెళ్ల ప్రాంతం వాసి వారి తాత తండ్రుల నుండి మన జిల్లాకు ఎంతగానో సేవలు చేశారన్నారు. రంగారెడ్డి జిల్లా పేరు వారి తాత పేరు మీదనే ఏర్పడిందనీ,తన ప్రాంతానికి సేవ చేసుకోవడానికి రాజకీయాలలోకి వచ్చిన కొండ విశ్వసిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన అన్నారు. అదే విధంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి భీమ్ భరత్ ఓడించడానికి విశ్వ ప్రయత్నాలు చేసిన రంజిత్ రెడ్డిని ఓటు వేయాలని భీమ్ భరత్ ఎలా అడుగుతారు అని అన్నారు. తను ఎలా అడుగుతారని బీమ్ భరత్ కూడా ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే కాలే యాదయ్యని గెలిపించుకోవడానికి భీమ భరత్ ను ఓడించడానికి కీలక పాత్ర పోషించిన రంజిత్ రెడ్డిని కి ఓటు వేయాలని ఎలా అడుగుతాడు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో నవాబు పేట్ మండల ఇన్చార్జి రామకృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు నరేందర్ రెడ్డి,రాష్ట్ర ఐటి సెల్ జాయింట్ కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి,వికారాబాద్ జిల్లా కార్యదర్శి సార జగన్,ఎస్సీ మోర్చ వికారాబాద్ జిల్లా బి.గాలయ్య, రెడ్డి,మండల ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి,విట్టల్, శ్రీనివాస్, మండల ఎస్సి మోర్చ ఉపాధ్యక్షులు లక్ష్మణ్,బిజేవైఎం శ్రీహరి, బీజేపీ నాయకులు అర్జున్,డాక్టర్ మాణిక్యరావు, నర్సిములు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన శరత్ కుమార్ రెడ్డి



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

దోమ, మేజర్‌న్యూస్ (మే 06): దోమ మండలకేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందినతూర్పు శివరాజ్సోమవారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది.ఈ విషయం తెలుసుకొని తాను అందుబాటులో లేని కారణంగా తన అనుచరుల ద్వారా వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి, ప్రగాఢ సానుభూతిని తెలిపిన కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలో హరీశ్వర్, శ్రీనివాస్, నవీన్, మహేష్, గణేష్, బాబు, బందయ్య, నవీన్, వినయ్, శేఖర్, నందీశ్వర్, మహేందర్, మహేష్,రాములు, అనంతయ్య, కుటుంబ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం





శంషాబాద్, మేజర్‌న్యూస్ (మే 06) : తెలంగాణ రాష్ట్రంలో ఆటో డ్రైవర్లను తీవ్రంగా మోసం చేస్తున్నారని చేవెళ్ల పార్లమెంటు బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేవ్వర్ రెడ్డి అన్నారు. శంషాబాద్ మున్సిపల్‌లో జరిగిన ప్రైవేటు ఆటో డ్రైవర్ల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతు... కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు జీవన బృతి కల్పిస్తామని చెప్పి మాట తప్పారన్నారు. ఆటో డ్రైవర్లను రోడ్డుపాలు చేశారు. ఎన్నికల్లో ఓట్లు అడుగుతున్నారన్నారు. దేశంలో నరేంద్రమోదీ సర్కార్ రాబోతోంది అటో డ్రైవర్లు ఆటోలు కొనుకోవడానికి ఋణాలు ఇస్తుదన్నారు. అదేకాకుండా వారికి సెన్షన్లు ఆరోగ్య భద్రత ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద గ్రుహాలు కల్పిస్తామని ఆయన తెలిపారు. అందుకు బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఎమ్మేస్ యునియన్ నాయకులు నందకిశోర్, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మాయమాటలు నమ్మొద్దు

-అబద్ధాపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ -బీఆర్ఎస్ నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 06) ః కాంగ్రెస్ మాయమాటలు నమ్మి ఓటేస్తే ప్రజలు మరోసారి మోసపోతారని డీసీఎంఎస్ ఛైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్ అన్నారు. మండల పరిధిలోని తల్లారం, దుద్దాగు, న్యాలట గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటేయాలని వేడుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను తుంగలో తొక్కిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే తెలంగాణ అంధకారంగా మారుతుందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ నిజమైన పాలనకు వంద రోజుల కాంగ్రెస్‌అబద్దపు పాలనకు ఎన్నికల పోరు జరుగుతుందన్నారు. కరువు తెచ్చిన కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టాలని పిలుపునిచ్చారు. ప్రాణాలు అడ్డు పెట్టి తెలంగాణ సాధించిన కేసీఆర్ రాష్ట్రాన్ని కన్న బిడ్డవలే కాపాడుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చి ప్రభుత్వంలోకి వచ్చి రైతులను, మహిళలను, నిరుద్యోగులను, పారిశ్రామిక వర్గాలను ఇబ్బందులకు గురి చేస్తుంటే సహించలేక 70ఏళ్ల వయసులో ఎర్రటి ఎండలో కేసీఆర్ పోరుబాట పట్టారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే బీఆర్ఎస్ పాలనే పార్లమెంట్ ఎన్నికలో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ బ్యాగరి నర్సింలు, మాజీ వైస్ ఛైర్మెన్ గిరిధర్‌రెడ్డి, నాయకులు శేరి రాజు, ఆశోక్, మహేందర్, మద్దెల చింటూ, శేఖర్, దండు సత్తి, మాజీ సర్పంచులు నర్సింలు, సురేందర్, శంకర్, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి చేసేవారికే ఓటు వేయాలి

★జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



కందుకూరు,మేజర్ న్యూస్ (మే 06): అభివృద్ధి చేసే వారికే ఓటు వేసి గెలిపించుకోవాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు.సోమవారం మండల పరిధిలోని బైరాగిగూడ గ్రామంలో సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ....దేశంలో సంక్షేమం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, పదేళ్ళ బీజేపీ, బీఆర్ఎస్ పాలనలో పేదోడిని దోచి, పెద్దోడికి పెట్టారే తప్ప, పేదలకోసం ఓరగబెట్టింది ఏమి లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల పక్షాన నిలబడే పార్టీ అని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తేనే రాష్టం, దేశం అభివృద్ధి సాధిస్తాయని అన్నారు. చేవేళ్ళలో రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, అనేగొని పాండుగౌడ్, పొట్ట కుమార్, ఎండేల బాబురావు, ఏకుల మహేందర్, బాలమల్లేష్ యాదవ్,ఎల్మినేటి సుధాకర్,పల్స ప్రేమలమ్మ, వినోద, యంజాల రవిందర్,చిర్ర శ్రీకాంత్, జంగమ్మ, విజయ, రాజమల్లమ్మ, రాజేష్,కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి

★మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్,ఏఎంసీ ఛైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 06): చేవేళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మోజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ సురసాని సురేందర్‌రెడ్డిలు కోరారు. సోమవారం కందుకూరు మండలం సరస్వతిగూడ, అగర్‌మియాగూడ గ్రామాలలో బీఆర్ ఎస్ అభ్యర్థి కాసాని గెలుపును కోరుతూ పీఏసీఎస్ ఛైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్,పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ గోపిరెడ్డి విజేందర్‌రెడ్డి, నియోజకవర్గం ఉపాధ్యక్షుడు జి.లక్ష్మి నర్సింహరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుక మేఘనాథ్‌రెడ్డి, నాయకులతో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ బడుగు బలహీన వర్గాలకు చెందిన కాసాని జ్ఞానేశ్వర్ చేవేళ్ళ పార్లమెంట్‌కు టికెట్ ఇవ్వడం జరిగిందన్నారు. నేడు బీఆర్ఎస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలు ఆదరిస్తున్నారని, కాంగ్రెస్ మాయమాటలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు. అబద్దపు ప్రచారంతో మరొక సారి మోసం చేయడానికి వస్తున్న కాంగ్రెస్, బీజేపీలను నిలదీయాలన్నారు. చేవేళ్ళ గడ్డపైన ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి నాయకత్వంలో ముచ్చటగా మూడోసారి గులాబి జెండా ఎగరడం ఖాయమని ఈసందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలోఎంపీటీసీ కాకి రాములు, మాజీ సర్పంచ్‌లు బూసరమోని రాము ముదిరాజ్, డిల్లీ గణేష్, వనం రాఘవేందర్, నాయకులు, కార్యకర్తలు,మహిళలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.

# జూన్ 4 తర్వాత కాంగ్రెస్ గ్యారెంటీ పథకాల అమలు

★మాడ్గులలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు సూధిని కొండల్‌రెడ్డి, కాట్ల యాదయ్యగౌడ్‌లు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 06): ఉమ్మడి మహబూబ్‌నగర్ శాసనమండలి ఎన్నికల కోడ్‌తో పాటు ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల కోడ్ నేపధ్యంలో ఈ ప్రాంత ప్రజలకు మినహా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేసిన గ్యారెంటీ పథకాలు అమలైనట్లు మాడ్గుల మాజీ సర్పంచ్‌లు సూధని సునితాకొండల్‌రెడ్డి, కాట్ల యాదయ్యగౌడ్ తెలిపారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడే జూన్ 4 తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన గ్యారెంటీ పథకాలన్ని అమలు జరుగుతాయని, ప్రజలంతా ఎలాంట అనుమానాలకు తావివ్వరాదని వారు కోరారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి మద్ధతుగా సోమవారం మాడ్గుల మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్‌లు సూధిని సునితాకొండల్‌రెడ్డి, కాట్ల యాదయ్యగౌడ్, మాజీ ఎంపిపి అన్నెపాక జంగయ్య, మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, మాజీ ఎంపిటిసి ముదెంటి దేవయ్య, రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్, నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు కేంద్రంలో రాహుల్‌గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలుచేసే 5 న్యాయ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 13న జరిగే లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌లో ప్రజలంతా కాంగ్రెస్ అభ్యర్థ మల్లు రవికి ఓట్లు వేస భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పల్లె జంగయ్యగౌడ్, , అలివేలు యాదయ్య, జడల అంజయ్య, బావండ్లపల్లి నర్సింహ్మ, కొనాపురం రాజు, కంచర్ల వెంకటగిరి, కొనాపురం రమేష్, పల్లె ఈదమయ్య, పర్వతాలు, ముద్దేంటి కృష్ణయ్య, మల్లేష్,, ఎమ్మె శ్రీను, మైసయ్య, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి మక్తమాధారం మాజీ సర్పంచ్ ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 06): కడ్తాల్ మండలం మక్తమాధారం గ్రామానికి చెందిన నింగ్యారి శేఖర్ అకాల మృతికి గుర య్యాడు. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ ముదివెంటి సులోచనసాయిలు మాజీ ఉపసర్పంచ్, నాయకులతో కలిసి శేఖర్ మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం తక్షణ సహాయంగా 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడి కుటుంబీకులను పరామర్శించినవారిలో మాజీ ఉపసర్పంచ్ గణేష్, మాజీ వార్డుసభ్యులు, నాయకులు మహేష్, యాదగిరి, రమేష్, చందు, యాదగిరి, అంజయ్య, మల్లేష్, గోపాల్, శ్రీకాంత్, రమేష్, పెంటయ్య తదితరులు ఉన్నారు.

# చిరుతల మహాభారతం నాటక ప్రదర్శనకు 5వేల విరాళం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మే 06) : మండల పరిదిలోని వెంకటాపురం గ్రామంలో చిరుతల మహాభారతం నాటకం ప్రదర్శించారు. అంతరించి పోతున్న కళలను ప్రోత్సహిస్తూ కళాకారులకు చేయూత అందిచాలన్న సంకల్పంతో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ 5వేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా కళాకారులు శ్రీనివాస్ యాదవ్‌ను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు అడ్వకేట్ ఆంజనేయులు గౌడ్, నిరంజన్, మల్లేష్, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపికి మరోసారి అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తాం..

● చేవెళ్ల పార్లమెంట్ ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

నవాబ్‌పేట్, మేజర్‌న్యూస్ (మే 06)ః చేవెళ్ల ప్రాంతానికి సేవ చేసుకోవడానికి రాజకీయాలలోకి వచ్చానని చేవెళ్ల పార్లమెంట్ ఎంపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం నవాబు పేట్ మండల కేంద్రంలోని ఇండియన్ పెట్రోల్ పంప్ నుండి ప్రదాన చౌరస్తా వరకు బిజెపి భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్‌షోలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... రంజిత్ రెడ్డి తన వ్యాపారాలను భూములను కాపాడుకోవడానికి రాజకీయాలలో వచ్చారన్నారు. చేవెళ్ల ప్రజలు నా శ్వాస అంటున్న రంజిత్ రెడ్డి నీకు సేవ చేయాలని ఉంటే మీ ప్రాంత ప్రజలకు చేయాలని తెలిపారు. కానీ చేవెళ్లలో భూములు ఆస్తులుకాపాడుకోవాడం కోసమే రాజకీయల్లోకి వచ్చారన్నారు. కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు చేసిన మోసాలను అందరూ గుర్తించారని, నేడు ప్రజలందరూ బిజెపి ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. బిజెపి పార్టీ దేశ సంరక్షణ కోసం పని చేస్తుందని గుర్తు చేశారు. నేడు ఏ గ్రామానికి వెళ్లిన బిజెపి పార్టీకి అద్భుతమైన ఆదరణ ప్రజల నుండి వస్తుందని, బిజెపిపై ప్రజా దారుణ చూస్తే కొండ గెలవడంతోపాటు దేశ ప్రధాని భారీ మెజారిటీతో విజయం సాధించనున్నారన్నారు. అభివృద్ధిలో బ్రష్టు పట్టిన చేవెళ్ల ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలంటే బీజేపికి ఓటు వేయాలనానరు. ప్రతి కార్యకర్త సైనికురుల పనిచేసే భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ రోడ్డు షో లో చేవెళ్ల ఇన్చార్జి కేఏస్ రత్నం, మండల పార్టీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, మండల ఇంచార్జి రామకృష్ణ రెడ్డి,రాష్ట్ర ఐటి సెల్ జాయింట్ కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి,వికారాబాద్ జిల్లా కార్యదర్శి సార జగన్,ఎస్సీ మోర్చ వికారాబాద్ జిల్లా బి.గాలయ్య, మండల ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి,విట్టల్, శ్రీనివాస్, శ్రీధర్ రావుఎమ్మార్పీఎస్ నాయకులు రవికుమార్, నాగేష్, లింగంపల్లి నర్సింలు, సుధాకర్,మండల ఎస్సి మోర్చ ఉపాధ్యక్షులులక్ష్మణ్, బిజేవైఎం శ్రీహరి,బీజేపీ నాయకులు అర్జున్,డాక్టర్ మాణిక్యారావు,నర్సిములు, రత్నం,రామచంద్రయ్య, నరసింహారెడ్డి, సుధాకర్ రెడ్డి, బిజెపి గ్రామ అధ్యక్షులు భూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు షోలో పాల్గొన్న పార్టీ కార్యకర్తలు

# ఈవీఎంలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

●ఈవీఎం కమీషనింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఈవీఎం కమీషనింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (మే 6): ప్రతీ ఈవీఎంలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్, కొడంగల్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్‌తో కలిసి కొడంగల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈవీఎం స్ట్రాంగ్ రూమ్, పోలింగ్ కేంద్రాలకు ఉపయోగించబడే ఈవీఎంలను సిద్ధం చేసే ఈవీఎం కమీషనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈవీఎం కమీషనింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. వాటిల్లో ఏ దశలోనూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల కోసం నిర్వహిస్తున్న ఈవీఎంల తనిఖీ, ఈవీఎంలను భద్రపర్చే తీరును పరిశీలించారు. ఈవీఎంల గోడౌన్‌లోకి వెళ్లి ఈవీఎం బ్యాలెట్ యూనిట్, కంట్రోలింగ్ యూనిట్, వీవీ ప్యాట్ యంత్రాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈ నెల 13న జరిగే పోలింగ్ కోసం ఈవీఎంలను అన్నీ విధాలుగా సిద్ధం చేయాలని, ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా కమీషనింగ్ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఓపీవోలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని పోలింగ్ కేంద్రంలో నిర్వహించాల్సిన విధులపై సూచనలు చేశారు. పోలింగ్ రోజు ఉదయం 5:30 గంటలకు మాక్ పోలింగ్ నిర్వాహణ, పోలింగ్ ప్రక్రియను ప్రారంభించడం, 17 సీపీవో డైరీ రాయడం, పోలింగ్ విధానంపై తెలిపారు. అదే విధంగా 243, 244 పోలింగ్ కేంద్రాలను పరిశీలించి కేంద్రాల్లో అన్నీ మౌలిక వసతులు ఉండేలా చూడాలని ఆదేశించారు. ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల తహసీల్దార్లు బీ.విజయ్‌కుమార్, శ్రీనివాస్, దానయ్య, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారిణి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



ఓపీవోల శిక్షణలో సూచనలు చేస్తున్న జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

# బీజేపిలో చేరిన మొరంగపల్లి గ్రామ నాయకులు



బీజేపి పార్టీలో చేరిన నాయకులు

మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (మే 06)ః మోధీ మాత్రమే సమగ్రమైన సుస్థిరమైన సమర్థవంతమైన పాలన ఇస్తున్నారని ఉద్దేశంతో బి ఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపి పార్టీలో చేరినట్లు బిజెపి జిల్లా సీనియర్ నాయకులు సాయి భుజంగ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోనిమొరంగ పల్లి దుర్గ భవాని ఆలయం సమీపంలో సాయి భుజంగ రెడ్డి సమక్షంలోమొరం గ పల్లిగ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పి నరసింహారెడ్డి బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉగ్గేలి మానేయ కాంగ్రెస్ నాయకులు కురువ సంఘం అధ్యక్షులు గొల్లరాజు సీనియర్ నాయకులు పి. కృష్ణారెడ్డి వారి అనుచరుల 100 మంది నాయకులు కార్యకర్తలు బిజెపిలో చేరారు వారికి పార్టీలోకి ఆహ్వానించి బిజెపి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.సందర్భంగా వారు మాట్లాడుతూ..

ప్రధాని నరేంద్ర మోడీ పాలన నచ్చి పార్టీలోకి వచ్చామన్నారు. బిజెపి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయం అన్నారు. మళ్లీ నరేంద్ర మోడీ ప్రధాని కావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి శ్రీనివాస్ రెడ్డి, సిద్ధారెడ్డి, మానయ్య, బాల్రాజ్, ప్రభాకర్ రెడ్డి, రాములు, సుభాన్ రెడ్డి, దయాకర్ మహి తదితరులు పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికల ఫిర్యాదులకు...

# టోల్ – ఫ్రీ నంబర్:1800 425 2050

● పార్లమెంట్ ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతం పోట్రూ






మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 06)ః లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్లో ప్రత్యేకంగా టోల్ – ఫ్రీ నెంబర్ :1800 425 2050 ఏర్పాటు చేయడం జరిగిందని మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం పోట్రూ అన్నారు. మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ప్రజలు, ఓటర్ల సౌకర్యార్థం ప్రత్యేకంగా టోల్ – ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. జిల్లా కలెక్టరేట్లో ఇరవై నాలుగు గంటలు పని చేసే విధంగా ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజల సౌకర్యార్థం ఏమైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 2050 కు ఫోన్ చేయడానికి అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. దీంతో పాటు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు డబ్బు తరలింపులు, ఇతర ప్రలోభాలకు గురి చేసినట్లు ఎవరైనా గుర్తించినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందచేయాలని, అందుకు సంబంధించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎన్నికల అధికారి, గౌతం పోట్రూ స్పష్టం చేశారు.

# పోలింగ్ అధికారులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవు

★ జిల్లా ఎస్పి ఎన్.కోటిరెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 06)ః పార్లమెంట్ ఎన్నికలలో ఎవరైనా పోలింగ్, పోలీస్ అ ధి కా ర ు ల క ు ఇబ్బందులకు గురిచేస్తే ఫోటోలు, వీడియోలు తీసి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి అన్నారు. సోమవారం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లాలోని పోలీస్ అధికారులతో ఆన్లైన్ ద్వారా మీటింగ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

ఎన్నికలు దగ్గర పడుతుండటంతో పోలీస్ అధికారులు మరింత అప్రమతంగా ఉండాలని, తమ తమ పరిధిలలోని పోలింగ్ లొకేషన్స్, పోలింగ్ స్టేషన్ గురించి పూర్తి సమాచారం తెల్సుకొని ఉండాలని, సమస్యత్మక పోలింగ్ స్టేషన్స్ పరిధిలలో సీసీటీవీల ఏర్పాటు ప్రక్రియ పూర్తి చేయాలనీ, పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ రోజున ఎవరైనా పోలింగ్ విధులలో ఉన్న అధికారులకు ఇబ్బందులు కల్గజేసిన, పోలింగ్ జరగకుండా అడ్డంకులు పెట్టిన వారిని సీసీటీవీలు, కెమెరాల ద్వారా ఫోటోలు, వీడియోలు చిత్రికరించి వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని, పోలీస్ అధికారులు తమ తమ పోలీస్ స్టేషన్ పరిధిలలోని పోలింగ్ స్టేషన్ లలో సిబ్బందిని ఏర్పాటు చేసి వారికీ పోలింగ్ రోజు చేయాల్సిన, చేయకూడని పనుల గురించి పూర్తిగా వివరించాలని, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన సిబ్బందికి కూడా పోలింగ్ లొకేషన్స్‌లలో ఉన్న పరిస్థితులు అర్థమయ్యే విధంగా అధికారులు తెలియజేయాలనీ, పోలింగ్ సమయం దగ్గరగా ఉన్నందున జిల్లాలో అక్రమంగా మద్యం, డబ్బుల రవాణాపైన మరింతగా దృష్టి సరించాలని, అందరూ పోలీస్ అధికారులు టీం వర్క్ లాగా కలసిమెలసి పనిచేసి పార్లమెంట్ ఎన్నికలను విజయవంతం చేయాలనీ తెలిపారు. ఇట్టి మీటింగ్‌లో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డీటీసీ అదనపు ఎస్పీ మురళీధర్, జిల్లాలోని అధికారులు, ఇన్స్పెక్టర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పోలీస్ అధికారులు

### భారత రాష్ట్ర సమితి చేసిన అభివృద్ధి పనులే

# కాసాని జ్ఞానేశ్వర్‌ని గెలిపిస్తాయి

**అల్మాస్గూడ మాజీ ఎంపీటీసీ సంరెడ్డి వెంకట్ రెడ్డి**

బాలాపూర్ మేజర్ న్యూస్( మే 06): గతంలో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) చేసిన అభివృద్ధి పనులే భారత రాష్ట్ర సమితి పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని గెలిపిస్తాయని అల్మాస్గూడ మాజీ ఎంపీటీసీ సంరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాలుగో డివిజన్ అల్మాస్గూడ లో కె ఆర్ ఆర్ హిల్స్, సౌభాగ్య కాలనీ, శేషాద్రి నగర్ కాలనీలలో సంరెడ్డి స్వప్న వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా కరపత్రాలు పంపిణీ చేస్తూ గతంలో భారత రాష్ట్ర సమితి 24 గంటలు




రెప్పపాటు అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా చేసిందని, ఇప్పుడు విద్యుత్తు కోతలు పెరిగాయని విమర్శించారు. ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం కేవలం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి అదే గొప్పగా చెప్పుకోవడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. రైతుబంధు రైతు రుణమాఫీ, రైతులకు 500 సబ్సిడీ, ఏమైందని ప్రశ్నించారు....? రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాలుగో డివిజన్ కె ఆర్ ఆర్ హిల్స్, సౌభాగ్య కాలనీ, శేషాద్రి నగర్ కాలనీ, వాసులతో పాటు పెరుమాళ్ళ నవీన్ రెడ్డి, ముక్తా రేవంత్, కొమ్మినేని రంజిత్, శ్రీశైలం యాదవ్, నరేష్, సంతోష్ చారి, డాక్టర్ తాడూరి వెంకటరమణ, అంజయ్య గౌడ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న చిన్ననాటి బాల్యమిత్రులు

- గతంలో పిడుగుపాటుకు రెండు ఆవులు మృాఎతి
- 1 లక్ష రూ .రెండు ఆవులను కొనుగోలు
- హర్ష వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు

యాచారం మేజర్ న్యూస్( మే 06) బాల్య మిత్రులకు గ్రామీణ ప్రాంతంలో ఎనలేని ప్రేమ అభిమానం ఉంటాయని అనడానికి నిదర్శనంగా మండల పరిధిలోని న జ్జిక్ సింగారం గ్రామంలో చిన్ననాటి బాల్యమిత్రుడు ఆపదలో ఉన్నాడని ఆయనకు రెండో పాడి ఆవులను అందజేసిన స్నేహితులు. నజ్జీక్ సింగారం గ్రామానికి చెందిన నిరుపేద రైతు నర్సిరెడ్డికి సంబంధించిన రెండు పాడి ఆవులు గత వారంలో పిడుగుపాటుకు మృాఎతి చెందినవి. జీవనాధారమైన రెండు పాడి ఆవు మృాఎతి చెందడంతో ఆయనకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. గ్రామంలో అందరూ అయ్యో పాపం అన్నారు తప్ప ఎవరు సహాయం అందించలేకపోయారు.



ప్రభుత్వం కూడా వారికి ఏలాంటి సహకారం అందించలేదు. నిరుపేదవాడైన నర్సిరెడ్డికి ఆయన పదవ తరగతి 1995-96 పూర్వ విద్యార్థి మిత్రులు చలించిపోయి రెండు పాడి అవులను బహుకరించారు. నర్సిరెడ్డికి ఎంతో ఆనందం వేసింది అయ్యో నా జీవితం ఎలా అయిపోతుందో అనుకున్నా సందర్భంలో బాల్య మిత్రులు ఇలా ఆదుకోవడం మనోధైర్యం కలిగించారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. లక్ష రూపాయల విలువచేసే రెండు పాడి ఆవు కొనుగోలు చేసి అందజేయడంతో జీవనోపాధి కలుగుతుందని భరోసా ఆయనకు కలిగిందని పేర్కొన్నారు. బాల్యమిత్రులు జయేంద్ర రెడ్డి ,శేఖర్ రెడ్డి , సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ విజయ్ కుమార్, కృాఎష్ణయ్య తదితరులు సహాయ సహకారాలు అందజేశారు.

# బీఆర్ఎస్ గెలుపే లక్ష్యం

**: మాజీ ఎంపీపీ తలారి మల్లేష్ ముదిరాజ్**

గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 06) : ప్రజలు బీఆర్ ఎస్ పార్టీ నాయకత్వాన్నే కోరుకుంటున్నారని మాజీ ఎంపీపీ తలారి మల్లేష్ ముదిరాజ్, గండిపేట్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామేశ్వరం నర్సింహ్మ, నార్సింగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మేకల ప్రవీణ్ యాదవ్‌లు అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఒక బీసీ అభ్యర్థిని నిలబెట్టినందుకు చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్‌లోని బీసీలందరూ ఏకమై కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలిస్తేనే అది సాధ్యమవుతుందని అన్నారు. గత ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి మాయ చేసి కాంగ్రెస్ పార్టీ గెలిచిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలు కరెంట్ కోతలతో, మంచినీరు సరఫరా కాక చాలా కష్టాలు పడుతున్నారని అన్నారు. ఈ కష్టాలు పోవాలంటే ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు విష్ణు, స్వామి తదితరులు పాల్గొన్నారు.



### కాసాని జ్ఞానేశ్వర్‌ను

# భారీ మెజారిటీతో గెలిపించాలి

శంకర్ పల్లి మేజర్ న్యూస్ ( మే 6) ......చేవెళ్ల బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి అన్నారు. లక్ష్మారెడ్డిగూడ, గాజులగూడ గ్రామాలలో సోమవారం బీ ఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి కరపత్రం అందించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృాఎత్వంలో పేదల అభివృాఎద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 100 రోజులు దాటినప్పటికీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని ఆరోపించారు. రైతులకు వ్యవసాయ సీజన్ ప్రారంభమైనప్పటికీ రైతు భరోసా డబ్బులు ఎప్పుడు ఇస్తారనే విషయం ప్రభుత్వానికే తెలియకుండా పోయిందని అన్నారు. పింఛన్ డబ్బులు నాలుగు వేలకు పెంచుతామని, కోడళ్ళకు 2500, చదువుకున్న ఆడపిల్లలకు స్కూటీలు పంపిణీ చేస్తానన్న హామీలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు బద్ధం శశిధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాపారావు, మహాలింగవురం ఎంపీటీసీ భవాని యాదగిరి, బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్, మాజీ ఉప సర్పంచ్ ఇంద్రసేన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### పార్లమెంట్ ఎన్నికల్లో

# కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం

**: కౌన్సిలర్ లక్ష్మీ ప్రవళిక కిరణ్**

గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 06) : పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపు ఖాయమని నార్సింగి మున్సిపాలిటీ 9 వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ ప్రవళిక కిరణ్ అన్నారు. డాక్టర్ రంజిత్‌రెడ్డి గెలుపుకు నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీలలో ఆదివారం రాత్రి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ లక్ష్మీ ప్రవళిక కిరణ్ మాట్లాడుతూ.. ప్రజల నుంచి కాంగ్రెస్ పార్టీకి విశేష స్పందన వస్తుందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అత్యధిక స్థానాలు సాధించేందుకు కృషి చేస్తామని వివరించారు. చేవెళ్ల అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపు సునాయాసమని తెలిపారు. ఈ మేరకు ప్రతి నాయకుడు, కార్యకర్త బూత్‌స్థాయిలో తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌కు ఓటేద్దాం రంజిత్ రెడ్డిని గెలిపిద్దాం

బాలాపూర్ మేజర్ న్యూస్( మే 06):మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మీర్పేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో తొమ్మిదవ డివిజన్ నంది హిల్స్ కాలనీ అభివృద్ధి కొరకు నంది హిల్స్ కాలనీ వాళ్లంతా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఏడదొడ్ల సురేందర్ రెడ్డి, కాల్వ కృష్ణారెడ్డి, ఏరువా జైపాల్ రెడ్డి, సూదిని రామ్ రెడ్డి, ఇమిడి సెట్టి శ్రీనివాస్, బొడ్డు యాదగిరి యాదవ్, మల్లేపల్లి కోటేశ్వర్ రెడ్డి, రాజేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంటి ఇంటికి వెళ్లి ప్రచారం చేశారు. కాలనీవాసులు కూడా ఈసారి తప్పకుండా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తూ రంజిత్ రెడ్డికి ఓటు వేసి గెలిపిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏడుదొడ్ల సురేందర్ రెడ్డి తెలిపారు.



# పాస్పోర్ట్ దొరికిన వారు అందజేయండి

బాలాపూర్ మేజర్ న్యూస్( మే 06):కంచర్ల చరణ్ రెడ్డి అనే వ్యక్తి ఇటీవల మందమల్లమ్మ గార్డెన్ బస్ స్టాప్ నుండి బస్సులో హస్తినాపురం బస్టాండ్ వరకు అక్కడినుండి నడుచుకుంటూ ఇంటి వరకు ( ఇంటి నెంబర్ 8-7-98/ ఆర్ , హెచ్ /8, 9/501) ఫ్లాట్ నెంబర్ 501, వెళ్తుండగా మార్గమధ్యంలో పాస్పోర్టు పడిపోయిందని, అది తనకు జీవిత సమస్య అని ఎవరైనా పాస్పోర్ట్ దొరికినట్లయితే తనకు అందజేయాలని కంచర్ల చరణ్ రెడ్డి ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ పాస్పోర్ట్ ( పాస్పోర్ట్ నెంబర్ జ 9810009)దొరికిన వారు 9533641717 లేదా 8688110837 నెంబర్ లో సంప్రదించాలని కంచర్ల చరణ్ రెడ్డి కోరారు.



### బీజేఎంసీ సాయిబాలాజీనగర్ నూతన కమిటీ అధ్యక్షుడిగా స్వరూప్‌రెడ్డి

గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 06) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌కు చెందిన సాయి బాలాజీనగర్ కాలనీలో నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక ఆదివారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో స్వరూప్‌రెడ్డి సాయి బాలాజీనగర్ కాలనీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్వరూప్‌రెడ్డి మాట్లాడుతూ.. సాయిబాలాజీనగర్ కాలనీలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని వివరించారు.



# తల్లి ప్రేమను మరువలేని తనయుడు

ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (మే 06): తల్లి ప్రేమను మరువలేని ఓ తనయుడు వృాఎద్ధులకు అన్నదానం చేశాడు. సోమవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల సమీపంలో ఉన్నా మాత పితరుల వృాఎద్ధాశ్రమంలో బుట్టి మహేందర్ వృాఎద్ధులకు తల్లి కీ.శే బుట్టి కమలమ్మ పేరు మీదుగా వృాఎద్ధాశ్రమంలోని వృాఎద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బుట్టి మహేందర్ మాట్లాడుతూ జీవితంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో ముఖ్యమని, అందులోనూ అమ్మ ప్రేమ ఎంతో గొప్పదని వారిని కోల్పోతే గాని విలువ తెలియదన్నారు. ఆశ్రమంలోని మహిళా వృాఎద్ధులలో మా అమ్మని చూసుకున్నానని అన్నారు. వృాఎద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనందం, తృాఎప్తిని ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బుట్టి అరుంధ మహేందర్, ఆశ్రమం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం..

## ● చేవెళ్ల పార్లమెంటు కోఆర్డినేటర్ వడ్ల నందు


ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడుతున్న కోఆర్డినేటర్ వడ్ల నందు

కోటపల్లి మేజర్ న్యూస్ (మే 06)ః చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీ ఇచ్చి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని చేవెళ్ల పార్లమెంట్ కోఆర్డినేటర్ వడ్ల నందు అన్నారు. సోమవారం కోటపల్లి మండలంలోని ఆయా గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు చేసిన మోసాలను అందరూ గుర్తించారని, నేడు ప్రజలందరూ బిజెపి ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. మతపరమైన రాజకీయాలు బిజెపి చేయదని, కాంగ్రెసు టిఆర్ఎస్ పార్టీలే కులాలను విభజించి పాలిస్తాయని అన్నారు. బిజెపి పార్టీ దేశ సంరక్షణ కోసం పని చేస్తుందని గుర్తు చేశారు. మనందరం చేవెళ్ల పార్లమెంటు ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి భారీ



మెజారిటీ ఇచ్చి గెలిపించుకుంటే ముచ్చటగా మూడోసారి దేశ ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ అవుతారని అన్నారు. నేడు ఏ గ్రామానికి వెళ్లిన బిజెపి పార్టీకి అద్భుతమైన ఆదరణ ప్రజల నుండి వస్తుందని, బిజెపిపై ప్రజా దారుణ చూస్తే కొండ గెలవడంతోపాటు దేశ ప్రధాని భారీ మెజారిటీతో విజయం సాధించనున్నారన్నారు. అభివృద్ధిలో భ్రష్టు పట్టిన చేవెళ్ల ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలంటే కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. కొండ విశ్వేశ్వర్ రెడ్డి మనసున్న వ్యక్తి అని ఆపద వస్తే ఆదుకునే మహా నాయకుడు అని గుర్తు చేశారు. ప్రతి కార్యకర్త సైనికురుల పనిచేసే భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ యాదవ్, ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ బందయ్య, యువ నాయకులు పతంగి పాండు, టి.రాజు, తుమ్మలి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బావిగి బద్రేశ్వర స్వామి వారి సన్నిధిలో బిఆర్ఎస్ నేతలు

## ● జోరు హోరులో కౌన్సిలర్స్


స్వామి వారి సన్నిధిలో కౌన్సిలర్స్

తాండూరు మేజర్ న్యూస్ (మే 06)ః తాండూరు మున్సిపల్ కౌన్సిల్‌లోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కౌన్సిలర్స్, నేతలు సోమవారం నాడు ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు. తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాతృ మూర్తి అయిన వికారాబాద్ జెడ్పిటిసి ప్రమోదిని రెడ్డి అధ్వర్యంలో ప్రచారాన్ని సాగించారు ముందుగా పట్టనంలోని శ్రీ బావిగి బద్రేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ వార్డుల్లో ఇంటింటి కి తిరుగుతూ ప్రచారాన్ని సాగించారు. బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించాలని వారు పేర్కొన్నారు అభివృద్ధి అంటే బి ఆర్ ఎస్ పార్టీ తోనే సాధ్యం అవుతుందని అన్నారు. తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి చేసిన అభివృద్ధే ఎక్కడ చూసినా కనిపిస్తుంది అని వారు పేర్కొన్నారు. అడ్డమైన హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. బిజెపి పార్టీ నీ ప్రజలు నమ్మే స్థితిలో లేరు అని వారు పేర్కొన్నారు ప్రజలు అనేక సమస్యలతో కొట్టు మిట్టడుతున్న అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవడం లేదని వారు మండి పడ్డారు. బీసీ ముద్దు బిడ్డా జ్ఞానేశ్వర్ ను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రమో దిని రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీమతి దీప నర్సింహులు, కౌన్సిలర్స్ సిందుజ నరేందర్ గౌడ్, మాంకలి రఘు, శ్రీనివాస్ రెడ్డి, శోబా రాణి, సంగీత ఠాగూర్, మహిళ నాయకురాలు శకుంతల, అనురాధ, నేతలు ఏర్రం శ్రీదర్, గుండప్ప, చంటి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో ఫాసిస్ట్ బీజేపీని ఓడించండి

## ● ఇండియా కూటమిని గెలిపించండి ● సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పరిగి డివిజన్ కార్యదర్శి మల్లేష్



పరిగి రూరల్ న్యూస్ (మే 06)ః పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపిని ఓడించాలని న్యూ డెమోక్రసీ పరిగి డివిజన్ కార్యదర్శి మల్లేష్ అన్నారు. బిజెపి గత పది సంవత్సరాల కాలంలో ప్రజలు చెమటోర్చి సంపాదించిన డబ్బును జీఎస్టి పేరుతో పన్నుల రూపంలో వచ్చిన సంపదను కొద్ది మంది పెట్టుబడుదారులకు కట్టబెడుతూ బడా పెట్టుబడిదారులకు వేలకోట్ల రూపాయలు బ్యాంకుల్లో అప్పులు రద్దు చేశారని, ప్రభుత్వ సెక్టార్‌కి సంబంధించిన సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నారన్నారు. ప్రైవేటీకరణలో రిజర్వేషన్లు రద్దు అవుతాయని కింది స్థాయి ప్రజలకు ఉద్యోగ అవకాశాల్లేకుండా పోతాయని అన్నారు. పార్లమెంట్లో 400 సీట్లు గెలిస్తే రాజ్యాం గాన్ని మార్చే ఆలోచనలో బిజెపి ప్రభుత్వం ఉందని, మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతు పార్లమెంట్లో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని తెలిపారు. స్వాతంత్ర సమరయోధులకు మరియు ఇతర వ్యక్తులకు మతం రంగు పుస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారని అన్నారు. దేశంలో నిరుద్యోగము, అధిక ధరలు పెరిగిపోయాయని రైతు,కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను తెచ్చి సంక్షోభంలో కి నెట్టివేశారని కావున పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసి నాయకులు కె బసిరెడ్డి, బి మహేందర్, జె శివకుమార్, బి మహేందర్, ఎండి షరీఫ్, కె నర్సింలు, కే వెంకటేష్, బి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే పేద ప్రజలకు న్యాయం

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 06)ః కాంగ్రెస్ తోనే పేద ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందని డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు, బ్లాక్ బి అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్, జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి అన్నారు. సోమవారం మండల పరిధిలోని చాపలగూడెం గ్రామంలో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలిపే లక్ష్యంగా ఉపాధి హామీ కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బిజెపి బిఆర్ఎస్ గత పది సంవత్సరాలు పేద ప్రజలు మోసం చేసిందని అన్నారు. పేద ప్రజలకు సరైన ఉపాధి లేక ఉద్యోగాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికలలో హస్తం గుర్తుకు ఓటు వేసి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేతలు

# పోలింగ్ కేంద్రాల్లో వీల్ చైర్‌లు ఏర్పాటు

## ● దివ్యాంగులు, అంధులు ఓటు హక్కును వినియోగించుకోవాలి ● జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి పద్మ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మే 06)ః వికలాంగులు, అంధులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించినట్లు జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి పద్మ అన్నారు. ఓటు వినియోగంపై తన చాంబర్ లో స్వీట్ నోడల్ అధికారి ఎంఏ సత్తార్ తో కలిసి బదిరులు, అంధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... లోక్ సభ ఎన్నికల పోలింగ్ మే నెల 13 తేదిన ఉన్నందున దివ్యాంగులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. స్వీప్ కార్యాచరణలో భాగంగా జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల్లో వీల్ చైర్ లు, ర్యాంప్‌ల సౌకర్యాలను కల్పించినట్లు ఆమె తెలిపారు. అంధులు బ్రెయిలీ లిపి బ్యాలెట్ పేపర్‌తో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు దివ్యాంగ ఓటర్లకు ప్రభుత్వం ఉచిత రవాణ సౌకర్యంతో పాటు పోలింగ్ బూత్ వద్ద వీరికి సహాయకులుగా వాలంటీర్లను నియమించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో విహెచ్ పిఎస్ అధ్యక్షులు శ్యామ్ ప్రసాద్, జిల్లా ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మెరుపురి వెంకటేష్, జిల్లాలోని అంధులు, బదిరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకునేందుకు

# అన్ని సౌకర్యాలు ఏర్పాటు

## ● స్వీప్ జిల్లా నోడల్ ఆఫీసర్ సత్తార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 06)ః లోక్ సభ ఎన్నికల్లో భాగంగా దివ్యాంగులకు మరియు జిల్లా మహిళా సమాఖ్య సభ్యులకు స్వీప్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా డిఆర్‌డిఓ కార్యాచరణ సభ నిర్వహించారు. ఓటును వినియోగించుకునేందుకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించామని, 10-05-2024 వరకు రోజువారీగా వారి మండలాల్లో ఎన్‌ఆర్‌ఈజీఎస్ కూలీలకు మరియు మండల మరియు గ్రామ మహిళా సమాఖ్య సభ్యులకు వారి గ్రామాల్లో జరపాలని స్వీప్ జిల్లా నోడల్ ఆఫీసర్ సత్తార్ కోరారు. తమ యొక్క ఓటు హక్కును 100% వినియోగించుకోవాలని స్వీప్ కార్యాచరణలో భాగంగా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి, వికారాబాద్ ఆదేశాల మేరకు సూచనలు ఇచ్చారు. గ్రామ సమాఖ్యలు వాల్క్ టు ద పోలీస్ స్టేషన్ ఆక్టివిటీ యాక్టివిటీ జరిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని జ్యోతి పద్మ, డిఆర్‌డిఓ, డిపిఎం రామమూర్తి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, జిల్లా ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మెరుపురి వెంకటేష్, జిల్లాలోని దివ్యాంగులు మరియు మహిళా సమాఖ్య సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఛలో పెరేడ్ గ్రౌండ్ కార్యక్రమానికి తరలివెల్లిన

# బీజేపీ నాయకులు కార్యకర్తలు

జెండి ఊపి బస్సులను ప్రాంభిస్తున్న గొంగళ్ళ బాలేష్ కురుమ.



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మే 06) : బీజేపీ పార్టీ ఛలో సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ కార్యక్రామనికి బీజేపీ నాయకులు గొంగళ్ళ బాలేష్ కురుమ ఆధ్వర్యంలో దాదాపు వందల మంది కార్యకర్తలు సోమవారం తరలివెళ్ళారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీ నుండి దాదాపు వందల మంది కార్యకర్తలతో తరలివెల్తున్న బస్సులను ఈ మేరకు గొంగళ్ళ బాలేష్ కురుమ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# చేవెళ్ల పోరు రసవత్తరం!

- చేవెళ్ల పార్లమెంట్‌లో త్రిముఖ పోరు
- పంచ్ న్యాయ్‌తో ప్రజల్లోకి వెళుతున్న కాంగ్రెస్
- మోడీ వేవ్‌తో ప్రజల్లోకి దూసుకెళుతున్న బిజేపి
- కాంగ్రెస్, బిజెపి వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల్లోకి బిఆర్‌స్
- మరి ఓటర్ల చూపు ఎవరి వైపు..?

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్(మే06): మే 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్‌లో త్రిముఖ పోటీ నెలకొంది. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో చేవెళ్ల,రాజేంద్రనగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, వికారాబాద్, తాండూర్ అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో వికారాబాద్ జిల్లాలోని తాండూరు, వికారాబాద్,పరిగి అసెంబ్లీ నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయకేతనం ఎగరవేశారు. రంగారెడ్డి జిల్లా పరిధిలోని మహేశ్వరం, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి,చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఎమ్మెల్యేలు గెలుపొందారు. తదనంతరం చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ ప్రభావం కొద్దిగా తగ్గుతుండగా బిజెపి పార్టీ మాత్రం వేగంగా పుంచుకుంటుంది. దీంతో మూడు పార్టీల బలాలు బలంగా ఉండడంతో చేవెళ్ల పార్లమెంట్‌లో త్రిముఖ పోటీ నెలకొంది. ఇప్పటికే కాంగ్రెస్, బిజెపి పార్టీలు ముమ్మరంగా పోటా పోటీగా ప్రచారం చేపడుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీ బుధవారం నుంచి ప్రచారంలో జోరు పెంచింది. చేవెళ్ల పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి, బిజెపి నుంచి మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ నుంచి ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కాసాని జ్ఞానేశ్వర్‌లు పోటీ చేస్తున్నారు.

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి పోటీ....

కాంగ్రెస్ పార్టీ నుంచి సిట్టింగ్ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి రెండోసారి మళ్లీ పోటీ చేస్తున్నారు. గత ఎంపీ ఎన్నికల్లో ఆయన బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలుపొందారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలోఆయన బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీగా రెండవ సారి పోటీ చేస్తున్నారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోకి వచ్చే పరిగి,తాండూరు,వికారాబాద్ మూడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నారు. దీంతో రంజిత్ రెడ్డి బలం చేకూరనుంది. ఇదే జిల్లాకు చెందిన మరో ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి సీఎంగా కొనసాగుతుండటం రంజిత్ రెడ్డికి మరింత కలిసివచ్చే అవకాశం ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో రంజిత్ రెడ్డికి అదనపు బలం చేకూరుతుంది. ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పార్లమెంట్ మొత్తం తనకు అనుకూలంగా ఉంటుందని రంజిత్ రెడ్డి భావిస్తున్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్టం కూడా అభివృద్ధి చెందుతుందని అందులో చేవెళ్ల పార్లమెంట్ స్థానం కూడా మరింత అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ నేతలు హమీ ఇస్తున్నారు. అంతేకాకుండా ఆరు గ్యారెంటీలతో పాటు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పంచ్ న్యాయ్‌తో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో దూసుకెళ్తున్నారు.

### బిజెపి నుంచి బరిలో మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి....

బిజెపి నుంచి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గా మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పోటీ చేస్తున్నారు. 2014లో మొదటిసారిగా బీఆర్ఎస్ తరపున పోటీ చేసి గెలుపొందారు. తదనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరి 2019లో ఎంపి గా పోటీ చేసి ఓడిపోయారు. తరువాత బిజెపిలో చేరిన ఆయన ప్రస్తుతం బిజెపి తరపున చేవెళ్ల ఎంపిగా పోటీ చేస్తున్నారు. దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అనుకూల పవనాలు వీస్తుండడం బిజెపి కి కలిసి వస్తున్న ముఖ్యం అంశమని చెప్పవచ్చు. అసెంబ్లీ ఎన్నికల తరువాత భారతీయ జనతా పార్టీ చేవెళ్ల పార్లమెంట్‌లో చాప కింద నీరులా విస్తరించింది. అంతేకాకుండా చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు బీజేపీలో చేరడం పార్టీకి మరింత బలం చేకూరింది. మోడి మానియాతో బీజేపీ నాయకులు ప్రచారంలో ముందుకు వెళ్తున్నారు.

### బిఆర్ఎస్ నుంచి బరిలో కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్....

బిఆర్ఎస్ పార్టీ నుంచి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్, మాజీ ఎంఎల్సీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పోటీ చేస్తున్నారు. ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎన్నికల భారం మొత్తం మాజీ మంత్రి, మహేశ్వరం ఎంఎల్ఎ సబితా ఇంద్రా రెడ్డి మోస్తున్నారు.

సబితా ఇంద్రారెడ్డికి చేవెళ్ల పార్లమెంట్ పై మంచి పట్టు ఉండటంతో బీఆర్ఎస్ పార్టీకి కలిసి వస్తుంది. అంతేకాకుండా చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని 4 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు కొనసాగుతుండటం బీఆర్ఎస్‌కు మరింత కలిసి రానుంది. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని మహేశ్వరం,శేరిలింగంపల్లి, రాజేంద్ర నగర్, చేవెళ్ల ఎమ్మెల్యేలు పి.సబితా ఇంద్రారెడ్డి, అరికెపూడి గాంధీ,టి.ప్రకాష్ గౌడ్,కాలె యాదయ్య, వికారాబాద్, తాండూర్, పరిగి నియోజకవర్గాలకు మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ మెతుకు ఆనంద్, పైలెట్ రోహిత్ రెడ్డి, కొప్పుల మహేష్ రెడ్డిలు పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. మున్సిపాలిటీల్లో, గ్రామాలలో బలమైన క్యాడర్ ఉండడం బిఆర్ఎస్ కు కలిసి వచ్చే అంశం. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాల ద్వారా చాలా మంది లబ్ది పొందడం బిఆర్ఎస్‌కు కలిసి వచ్చే మరో అంశం. అంతేకాకుండా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన బీసీ నేత కావడంతో బీఆర్ఎస్‌కు మరింత కలిసి రానుంది. ఈచేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని మూడు పార్టీలు బలంగా ఉంటడంతో ఓటర్లు ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతారో తెలియలంటే మరి కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

కుమ్మరి రాఘవేందర్, సూర్య వికారాబాద్ బ్యూరో

చేవెళ్ల పార్లమెంట్‌లో 2,938,370 ఓటర్లు.....

★1,504,260 పురుష ఓటర్లు, 1,433,830 మహిళ ఓటర్లు,280 థర్డ్ జెండర్ ఓటర్లుపార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాల్లో మొత్తం 2,938,370 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరీలో 1,504,260 మంది పురుష ఓటర్లు, 1,433,830 మంది మహిళ ఓటర్లు,280 థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు.

మహేశ్వరం నియోజకవర్గంలో మొత్తం **556,741** మంది ఓటర్లు ఉండగా అందులో...
**285,137** మంది పురుష ఓటర్లు,
**271,538** మంది మహిళ ఓటర్లు,
**66** మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు.

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మొత్తం **612,170** మంది ఓటర్లు ఉండగా అందులో...
**316,979** మంది పురుష ఓటర్లు,
**295,153** మంది మహిళ ఓటర్లు,
**38** మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు.

శేరిలింగంపల్లి నియోకవర్గంలో మొత్తం **758,102** మంది ఓటర్లు ఉండగా అందులో ...
**400,361** మంది పురుష ఓటర్లు,
**357,600** మంది మహిళ ఓటర్లు,
**141** మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు.

చేవెళ్ల నియోజకవర్గంలో మొత్తం **269,960** మంది ఓటర్లు ఉండగా అందులో...
**135,429** మంది పురుష ఓటర్లు,
**134,526** మంది మహిళ ఓటర్లు,
**5** మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు.

పరిగి నియోజకవర్గంలో మొత్తం **2,66,819** మంది ఓటర్లు ఉండగా అందులో ...
**1,33,818** మంది పురుష ఓటర్లు,
**1,32,992** మంది మహిళ ఓటర్లు,
**9** గురు థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు.

వికారాబాద్ నియోజకవర్గంలో మొత్తం **2,31,717** మంది ఓటర్లు ఉండగా అందులో ...
**1,15,041** మంది పురుష ఓటర్లు,
**1,16,662** మంది మహిళ ఓటర్లు,
**14** మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు.

తాండూరు నియోజకవర్గంలో మొత్తం **2,43,244** మంది ఓటర్లు ఉండగా అందులో ...
**1,17,872** మంది పురుష ఓటర్లు,
**1,25,365** మంది మహిళ ఓటర్లు,
**07** మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు.

చేవెళ్ల పార్లమెంట్ పరిధి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అత్యధిక ఓటర్లు ఉండగా,వికారాబాద్ నియోజకవర్గంలో అత్యల్పంగా ఓటర్లు ఉన్నారు.

# రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలి

● జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (మే 06): రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వరి ధాన్యం కొనుగోలు జరగాలని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అధికారులకు ఆదేశించారు. సోమవారము పౌరసరఫరాల శాఖ అధికారులు, తహసిల్దర్లతో ఏర్పాటు చేసిన టెలి కాన్ఫరెన్సు లో మాట్లాడుతూ... రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు ముందస్తుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. కొనుగోలు చేసిన ధన్యాన్ని ఓ పి ఏం ఎస్ లో ఎంటర్ చేసి సంబంధిత మిల్లులకు తరలించాలన్నారు. ట్రాన్స్పోర్ట్ కాంట్రాకర్లు తగినన్ని వెహికిల్స్ ను ఏర్పాటు చేయాలన్నారు.రైస్ మిల్లులకు వెళ్లిన వరి దాన్యాన్ని సంబంధిత రైస్ మిల్లర్లు అన్లోడ్ చేసే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాక్ సీట్ జనరేట్ చేసి రైతుల అకౌంట్ లలో మద్దత్తు ధర వచ్చేలా చూడాలన్నారు. ముందస్తు గా చెడు వానలు వచ్చే అవకాశమున్నందున సెంటర్ లలో తగినన్నిటార్పాలిన్లు ఏర్పాటు చేయాలనీ, ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త లు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు ప్రోక్యూర్మెంట్ ఏజెన్సీలు తమ ఇంచార్జి లతో సమన్వయ పరుచుకుంటు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టేలి కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్,డి ఆర్‌డిఎ శ్రీనివాస్, డిఎస్ఓ రాజేశ్వర్, డిఏం సివిల్ సప్లై సుగుణబాయి, డి సి ఓ ఈశ్వరయ్య, పాండు రంగం, తహసీల్దార్‌లు ఉన్నారు.



# పూర్ణహూతితో ముగిసిన బ్రహ్మోత్సవాలు

● అత్యంత వైభవంగా నాలుగు రోజుల పాటు స్వామి వారికి ప్రత్యేక సేవలు ● ముగింపు బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారిని దర్శించుకున్న మైనంపల్లి హనుమంతరావు, ఘట్కేసర్ ఎంపిపి వైఎస్ఆర్ ●అందరి సహకారంతో బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసుకున్నాం... ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ


ఆలయ చైర్మన్ దంపతులకు శ్రీ చక్రస్నానం చేపిస్తున్న పండితులు.

కీసర,మేజర్న్యూస్ఃభక్తుల కొంగు బంగారంగా కోరుకున్న కోరికలు తీర్చే స్వామిగా పొరొందిన చీర్యాల్ శ్రీలక్ష్మీనృసింహ్మ స్వామివారి బ్రహ్మోత్సవాలు సోమవారంతో ముగిశాయి. నాలుగు రోజుల పాటు ఆలయంలో బ్రహ్మోత్సవాలు కనులపండుగలా సాగాయి. మొదటి రోజు విఘ్నేశ్వర పూజతో మొదలైన బ్రహ్మోత్సవాలు సుదర్శన పెరమాల్‌కి చక్రస్నానం, మహా పూర్ణహూతితో ముగిశాయి. శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి వారి షోడశ 16 వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారి శతగటభిషేకానికి మహా కుంభాన్ని పంచామృతాలు వివిధ రకాల జలాలతో స్వామివారికి శతఘటభిషేకం ఆలయ ఫౌండర్ - చైర్మన్ మల్లారప లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ఆలయ వేద పండితులకు అందజేశారు.

**స్వామివారి సేవల్లో పలువురు ప్రముఖులు...**

నాలుగు రోజుల పాటు వైభవంగా జరిగిన ఆలయ బ్రహ్మోత్సవాల ముగింపు వేడుకల్లో స్వామి వారిని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర భాజాపా నాయకులు, ఘట్కేసర్ మండల ఎంపిపి ఎనుగు సుదర్శన్‌రెడ్డి (వైఎస్ఆర్) దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అతిధులకు ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, దర్మకర్త శ్రీహరిలు పండితుల వేధపండితులు మంత్రోచ్ఛరణాల మధ్య స్వామివారి ఆశీర్వాచనం చేసి ఆలయ జ్ఞాపికను అందజేశారు.

**అందరి సహకారంతో బ్రహ్మోత్సవాల విజయవంతం చేసుకున్నాం...**
**ఆలయ చెర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ**

నాలుగు రోజులు జరిగిన శ్రీ చీర్యాల లక్ష్మి నృసింహ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు అందరి సహకారంతో విజయవం తం చేసుకున్నామని ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ అన్నారు. ఆలయ చారిటబు ల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు నిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా కేర్ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం, సోలిస్ హాస్పిటల్ వారిచే ఉచిత మజ్జిగ పంపిణీ చేశామన్నారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన ప్రతి భక్తుడికి ఎలాంటి అంతార్యం కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించగలిగామని తెలిపారు. ప్రధానంగా బ్రహ్మోత్సవాలకు విజయవంతం అయ్యేందుకు సహకరించిన పారిశుధ్య కార్మికులకు, సోలీస్ హాస్పిటల్ వారికి ,కేర్ హాస్పిటల్ వారికి, పోలీస్ సిబ్బందికి, ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, దాతలకు ఆలయ చైర్మన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.




బ్రహ్మోత్సవాల ముగింపులో పూర్ణహూతి కార్యక్రమం.


స్వామివారి సేవల్లో మైనంపల్లి హనుమంతరావు.

## అన్ని వర్గాల సంక్షేమాభివృద్ది కాంగ్రెస్ తోనే సాధ్యం

### - యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పున్నం తరుణ్ గౌడ్, మేకల సాయి కిరణ్ రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్న్యూస్(మే 06) : కాంగ్రెస్ పాలనతోనే అన్ని వర్గాల ప్రజల సంక్షేమాభివృద్ది సాధ్యమైతుందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పున్నం తరుణ్ గౌడ్, మేకల సాయి కిరణ్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ప్రతాప్ సింగారం, కాచవాని సింగారం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్ధి పట్నం సునిత మహేందర్ రెడ్డికి మద్దతుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కర్రె రాజేష్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్‌ల ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు వారు పాల్గొని మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడి సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగ యువతను మోసం చేశారని, నల్లధనం వెనుకకు తెస్తానని ప్రతి బ్యాంక్ అకౌంట్‌లో 15లక్షలు వేస్తానని గాలీ మాటలు చెప్పి కాలం వెళ్ళదీశారని మండిపడ్డారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిరుపేద మహిళలకు ఆర్ధిక సహాయం అందిస్తదని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తదని, అంగన్ వాడి, ఆశ వర్కర్ల వేతనం రెట్టింపు చేస్తాదని, ఎస్టీ , ఓబిసి రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి తొలిగిస్తుందని ఇలా ఉపాధి హామి పథకం, రైతులకు, అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ పెద్ద పీఠవేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కార్యదర్శి బండ్లగూడ కాంత్రి గౌడ్, మేడ్చల్ నియోజవర్గం అధ్యక్షుడు కొత్త శశాంత్ గౌడ్, మండల బిసి సెల్ అధ్యక్షుడు చెట్టిప ల్లి ముత్యం, మాజీ ఉపసర్పంచ్ కర్రె అశోక్, యువజన కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్ధి సునిత మహేందర్ రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

### - మలిపెద్ది సుధీర్ రెడ్డి


ఐలేష్ కురుమను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సుధీర్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్న్యూస్(మే 06) :
కార్యకర్తలు నాయకులు సమన్వయంతో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్ధి పట్నం సునిత మహేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఘట్‌కేసర్ మండలం ప్రతాప్ సింగారం గ్రామంలోని తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె రాజేష్ ఆధ్వర్యంలో కాచవాని సింగారం మాజీ వార్డు సభ్యుడు, కురుమ సంఘం అధ్యక్షుడు బొడిగె ఐలేష్ కురుమ సోమవారం తన అనుచరులతో కలసి బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ గెలుపు కాంగ్రెస్ పార్టీదేనని, ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి భారీ మెజార్టీ సాధించుకునే విధంగా ప్రభుత్వ సంక్షేమ పధకాలు ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఐలేష్‌తో పాటు అందే కృష్ణ, కర్రె వెంకటేష్, రావుల మల్లేష్, కర్రె జంగయ్య, అందే బాలరత్న, యువజన సంఘాల నాయకులు, యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ అధ్యక్షుడు చెట్టిపల్లి ముత్యం, మాజీ ఉపసర్పంచ్ కర్రె అశోక్, గ్రామ శాఖ అధ్యక్షుడు కొరుబోతు చంద్రమౌళి, యూత్ నాయకులు మధు, అజయ్, బుర్ర రుషిగౌడ్, నాగుపల్లి శ్రీనివాస్, రాఘవ చారీ, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు బైబై చేప్పి కాంగ్రెస్‌లో చేరిన 100మంది రాంపల్లి నాయకులు

● పారీకండువా కప్పి ఆహ్వానించిన మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్



కీసర,మేజర్న్యూస్ఃకారు పార్టీకి పార్లమెంట్ ఎన్నికల వేళ రాంపల్లి నాయకులు బిఆర్ఎస్ పార్టీకి బైబై చేప్పి చేతి పార్టీ కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. నాగారం మున్సిపల్ రాంపల్లి గ్రామంకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సుమారు వంద మంది వరకు మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలో రోజుకు కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతుందని, మల్కాజిగిరి పార్లమెంట్ లో కాంగ్రెస్ జెండా ఎగుర వేస్తామని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పంబల్ల సరితా రమేష్, నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ నల్లోల కుమార్, మాజీ సర్పంచ్ అరిగే రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్ట శ్రీశైలం, పొట్ట మల్లేష్, గండి ఓం ప్రకాష్ గౌడ్ ,పరిగే మహిపాల్ రెడ్డి, పొట్ట విగ్నేష్, పంబల్ల బలరాం,ఎలాసాని భూమయ్య,ఎలాసాని బాలరాజు, గండి శ్రీధర్, దొడ్డి బాల్ నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్‌గిరిలో ఈటెల గెలుపు పక్కా

### నాగారంలో జోరుగా ప్రచారం నిర్వహిస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి



కీసర,మేజర్న్యూస్ఃపార్లమెంట్ ఎన్నిక సమయం సమీపిస్తున్న తరుణంలో నాగారం మున్సిపల్ పరిధిలోని పలు కాలనిలో చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ప్రచార వేగం పెంచారు. ఓ వైపు కమలం పార్టీకి ఓటు చేసి ఈటెల రాజేందర్‌ను మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్ధిగా గెలిపించాలని ప్రచారం చేస్తున్న సమయం చూసుకొని వివిధ పార్టీల నాయకులను, కార్యకర్తలను బిజేపి పార్టీలో చేరుస్తున్నారు. నాగారం మున్సిపల్‌లో పరిధిలో చంద్రారెడ్డి చేస్తున్న ప్రచారానికి ప్రత్యార్ధి పార్టీలు బిఆర్ఎస్, కాంగ్రెస్‌లకు గుడ్డుకాలమే అన్నట్లుగా క నిపిస్తుంది. సోమవారం చైర్మన్ పార్టీ నేతలతో కలిసి తులసినగర్ 13వ వార్డులో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఓటర్లు సైతం ఈసారి మల్కాజ్‌గిరి పార్లమెంట్ గడ్డపై ఈటెల గెలుపు పక్కా అనే సంకేతం ఇస్తున్నారని ఆయన తెలిపారు.

## మల్కాజ్‌గిరి పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్టీ తగ్గెదేలే...

### గడప గడపకు జోరుగా కాంగ్రెస్ ప్రచారంలో మంచాల ప్రవీన్‌కుమార్



కీసర,మేజర్న్యూస్ఃమల్కాజ్‌గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి పట్నం సునీత మహేందర్‌రెడ్డి గెలుపు విషయంలో పార్టీ నేతలు తగేదేలే అన్నట్లుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యువకుడు మంచాల ప్రవీన్ కుమార్ ఆయన సతీమణి ఎంపిటీసీ మంచాల కిరణ్‌జ్యోతి మండల పరిధిలోని గోధుమకుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిట్టింగ్ స్థానం నుండి బరిలో నిలిచిన పట్నం సునీతా మహేందర్‌రెడ్డి గెలుపు లక్ష్యంగా తమ ఎన్నికల ప్రచారం ఉంటుందని ఓటర్ల నుండి సైతం కాంగ్రెస్‌పార్టీకి సానుకూల స్పంధన వస్తుందని ప్రవీన్‌కుమార్ తెలియజేశారు. గోధుమకుంట హెవీన్‌డౌన్ కాలనిలో గడప గడపకు జరిగిన ప్రచారంలో ఆయనతో పాటు గ్రామశాఖ అధ్యక్షులు చీరకుమార్, మాజీ వార్డుమెంబెర్ చీర శేఖర్, పుట్ట శ్రీనివాస్, చీర వినోద్, పుట్ట సుకేష్ భారతి, హెవీణ్ డౌన్ కాలనీ ప్రెసిడెంట్ కిరణ్, వెంకటేశ్వర్లు, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### ప్లాట్లు ఆక్రమించి లేఅవుట్‌లో కలిపేసుకొని

# భాధితులకు మొండి చెయ్యి

● స్వాతంత్ర సమర యోధుల భూమికి పెద్దల అండతో ఎన్ఓసీ జారీ
● రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్మేసి కోట్ల రూపాయలు గడించిన బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ పై భాధితుల మండిపాటు ● తమకు న్యాయం చేయాలని వెంచర్ ముందు ఆందోళన



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (మే 06) : స్వాతంత్ర సమర యోధుల భూమికి అప్పటి ప్రభుత్వ పెద్దల అండతో ఎన్ఓసీ జారీ చేయించుకొని తమ ప్లాట్లను లేఅవుట్‌లో కలిపేసుకొని తమకు అన్యాయం చేస్తున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య పై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని భాదిత ప్లాట్ల యజమానులు సోమవారం పసుమాముల గ్రామంలోని సర్వే నెంబర్ 106/2లో చేపడుతున్న వెంచర్ ముందు భాదితులు ఆందోళనకు దిగారు. తమ ప్లాట్లను కబ్జా చేసి అదేంటని ప్రశ్నిస్తే కబ్జాదారులు రాజీకి వచ్చి తమ ప్లాట్లను తిరిగి ఇచ్చేస్తామని హామి ఇచ్చి గత రెండు సంవత్సరాలుగా తమ చుట్టు తిప్పుకుంటూ మొండి చెయ్యి చూపిస్తున్నారని భాదితులు ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే నెంబర్ 106/2 లో వీరమోచనేని నారాయణ రావు అనే వ్యక్తికి ప్రభుత్వం స్వాతంత్ర సమర యోధుల క్రింద 7 ఎకరాల భూమిని కెటాయించడం జరిగిందన్నారు. అట్టి భూమి పై కన్నుపడ్డ భూర నర్సయ్య స్థానిక తహశీల్దార్‌ను కలిసి సదరు భూమికి ఎన్ఓసీ ఇవ్వాలని కోరగా అప్పటి తహశీల్దార్ వెంకట్ రెడ్డి ఎన్ఓసీ ఇవ్వడం కుదరదని జీఓ ఇచ్చి తేల్చిచెప్పడం జరిగిందన్నారు. అంతటితో బూర నర్సయ్య ఆగకుండా తనకున్న పలుకుబడితో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దల అండదండలతో అప్పటి జిల్లా కలెక్టర్ అమయ్ కుమార్‌కి చెప్పించుకొని భూ యజమానుల పేరుతో ఎన్ఓసీ ఇప్పించుకున్నాడని ఆరోపించారు. ఆ తరువాత కొనుగోలు చేసిన బూర నర్సయ్య అప్పట్లో రెవెన్యూ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొన్న సోమేష్ కుమార్ సహాయంతో ధరణిలో తన పేరు పై ఎక్కించుకున్నాడని వారు తెలిపారు. అవినీతి తిమింగలం శివబాలకృష్ణతో బూర నర్సయ్యకు ఉన్న పరిచయంతో హెచ్ఎండీఏ అనుమతి సైతం ఇప్పించుకున్నాడని భాదితులు పేర్కొన్నారు. కాగా సర్వే నెంబర్ 106/2లో ఉన్న 7 ఎకరాల భూమిని ఆనుకొని ఉన్న సర్వే నెంబర్ 87,88 లోని భూమిలో అప్పటికే లేఅవుట్ అయిన సుమారు 26 ప్లాట్లను వారి లేఅవుట్‌లో కలుపుకొని అమ్ముకోవడం జరిగిందని తెలిపారు. ఈ విషయంలో పీఎస్‌లో ఫిర్యాదు చేసినప్పటికి అప్పటి అధికార పలుకుబడితో తమ కేసును నీరుగారించాడని వాపోయారు. తాము కోర్టును ఆశ్రయించగా స్పందించిన బూర నర్సయ్య గౌడ్ తమను పిలిపించుకొని ప్లాట్లు ఇస్తామని తమకు రాతపూర్వకంగా హామి ఇచ్చారన్నారు. ఈ విషయంలో ఎన్నో సార్లు బూర నర్సయ్య గౌడ్ వద్దకు వెళ్లిన స్పందించకపోగా తమను ఏమి చేసుకుంటారో చేసుకోండని బెదిరించాడని భాదితులు తమ గోడును వెల్లబోసుకున్నారు. తమకు న్యాయం జరిగేంత వరకు ఎంత దూరమైన వెళ్తామని వారు హెచ్చరించారు.

#### రాజకీయ కోణంలోనే బూర నర్సయ్య పై అసత్య ఆరోపణలు..శ్రీ మాతా డవలపర్స్ రఘువీర్ రెడ్డి

రాజకీయ కోణంలోనే బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని శ్రీ మాతా వెంచర్ డవలపర్స్ రఘువీర్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర సమర యోధులకు సర్వే నెంబర్ 106/2లో 7 ఎకరాలు ఇవ్వగా వారు ప్రభుత్వం నుంచి ఎన్ఓసీ తెచ్చుకోవడం జరిగిందన్నారు. భూ యజమానులకు పూర్తి హక్కులు సంక్రమించాకే 2020లో బూర నర్సయ్య గౌడ్ సదరు భూమిని కొనుగోలు చేయగా ఆ తరువాత తాము చట్టబద్ధంగానే కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందని తెలిపారు. రెవెన్యూ అధికారులకు అర్జీ పెట్టుకోగా వారే స్వయంగా వచ్చి సర్వే చేసి హద్దురాళ్లు ఏర్పాటు చేశారన్నారు. హెచ్ఎండీఏ, రేరా ద్వారా లీగల్‌గా అన్ని రకాల అనుమతులు తీసుకున్నాకే వెంచర్ పనులు ప్రారంభిచడం జరిగిందన్నారు. భూర నర్సయ్యకు తమ వెంచర్‌కు ఎలాంటి సంబంధం లేదు. అతను అమ్మాడు మేము కొన్నాము తప్ప ఇందులో ఆయన పాత్ర లేదన్నారు. రాజకీయంగా బూర నర్సయ్యను దెబ్బతీసేందుకే ఆయన పై అసత్య ఆరోపణలు చేస్తూ ఇలాంటి కుట్రలు చేస్తున్నారని తెలిపారు. సంవత్సరం క్రితమే తమ వెంచర్ పూర్తి కావాల్సి ఉండగా కొంత మంది కావాలని అడ్డంకులు సృష్టిస్తూ తమ వెంచర్ పేరును చెడగొట్టటానికి ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. తాము పక్క సర్వే నెంబర్ 87,88 లోని ప్లాట్లను ఆక్రమించినట్లు ఆధారాలతో సహా నిరూపిస్తే దేనికైనా సిద్దమే అన్నారు. అవసరమైతే ఈ విషయంలో చట్టబద్ధంగా వెళ్తామని వారు తెలిపారు.

---

### చేపల వేటకు వెల్లి

## ఇద్దరు యువకుల మృతి




జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 06):జల్ పల్లి చెరువులో చేపల వేటకు పెల్లి ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన పహడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పహడీ షరీఫ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బండ్లగూడ ఎర్రకుంటకు చెందిన మహమ్మద్ అబ్దుల్ మాజీద్ కుమారుడు మహమ్మద్ అబ్దుల్ వహీద్(14) ఈనెల 5న ఉదయం 9 గంటలకు అతను తన స్నేహితులు అబూబకర్ బిన్ సాహెబ్ నహదీ 16 సంవత్సరాలు, ఉస్మాన్ బిన్ సాహెబ్ నహది 13సంవత్సరాలు, అబ్దుల్ హఫీజ్ 24 సంవత్సరాలు, సయ్యద్ వసీమ్ 31 సంవత్సరాలు తో కలిసి జల్ పల్లి చెరువులో చేపలు పట్టేందుకు వెళ్తున్నట్టు తెలిపారు. అయితే 5న ఉదయం 10 గంటలకు వహీద్ తండ్రి మహమ్మద్ అబ్దుల్ మజీద్ కు అబ్దుల్ కరీం అనే యువకుడు అతని ఇంటికి వెళ్లి ఉస్మాన్ బీన్ సాహెబ్ నహది బండపై కూర్చొని చేపలు పట్టేటప్పుడు జారిపడి చెరువులో పడిపోయాడని చెప్పాడు. అదే సమయంలో అతడిని రక్షించేందుకు మొహమ్మద్ అబ్దుల్ వాహెబ్ చెరువులోకి దూకినప్పటికీ అతడిని రక్షించలేకపోయాడు. అతని స్నేహితులు మునిగిపోయారని గమనించిన మొహమ్మద్ వసీం చెరువులోకి దూకి వారి కోసం వెతుకుతున్న సమయంలో అబూ భాకర్ బిన్ సాహెబ్ నది కూడా ఈత రాని చెరువులోకి దూకాడు.చివరిగా మొహమ్మద్ వసీం అబూబక్కర్ బిన్ సాహెబ్ నహాదిని చెరువు నుండి రక్షించాడు. సంఘటన స్థలానికి చేరుకున్న మొహమ్మద్ అబ్దుల్ మాజీద్, ఉస్మాన్ బిన్ సాహెబ్ నహది, అబ్దుల్ వహీద్ ల మృతదేహాల కోసం వెతికిన ఫలించలేదు.అయితే 6న ఉదయం సుమారు 6:30 గంటల సమయంలో మొహమ్మద్ అబ్దుల్ వహీద్, ఉస్మాన్ బిన్ సాహెబ్ నహది చనిపోయి నీటిపై తేలుతూ కనిపించారు. కావున తగు చర్యలు తీసుకోవాలని మొహమ్మద్ అబ్దుల్ మజీద్ పహడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అనుమానంతో భార్యను హత్య చేసిన భర్త



శంకర్ పల్లి మేజర్ న్యూస్ ( మే 6)..... అనుమానం తో భర్త కాలయముడై భార్యను అతి కిరాకర్తకంగా చంపాడు. వివరాలు ఇలా ఉన్నాయి. మిర్జాగూడ అనుబంధ గ్రామమైన ఇంద్రారెడ్డి నగర్ లో వడ్డే మాణిక్యం, యాదమ్మ దంపతులు కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవారు. కాగా భర్త మాణిక్యం కు భార్య యాదమ్మ పై అనుమానం కలగడంతో ఆమెను వేధిస్తుండేవాడు. అయితే యాదమ్మ ఆదివారం రాత్ర గం. 12:30 ల ప్రాంతంలో ఇంటి ఆరు బయట నిద్రిస్తుండగా, భర్త మాణిక్యం ఆమె తలపై గ్రానైట్ రాయితో మోదాడు. తీవ్ర రక్తస్రవమై ఆమె అక్కడికక్కడే మ్యాఎతి చెందింది. కూతురు ఆ సమయంలో ఇంట్లో నిద్రిస్తున్నది. ఇద్దరు కుమారులు ఉండగా, వీరి పెళ్లిళ్లు కావడంతో వేరే సంసారం పెట్టారు. మోకిల సిఐ వీరబాబు, ఎస్సై కోటేశ్వరరావు లు సోమవారం ఉదయం సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. హత్య జరిగిన తీరును పరిశీలించి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

---

### ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి

## ప్రజా సమస్యలపై సిపిఐ నాయకుల వినతి



అబ్దుల్లాపూర్ వెంట్, మేజర్‌న్యూస్ (మే 06) : అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీల పరధిలో ఉన్న పలు ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు సోమవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు అబ్దుల్లాపూర్‌మెట్, పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీల్లో సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని వారు ఎమ్మెల్యేను కోరామన్నారు. అనేక కారణాలతో దశాబ్ధాలుగా పరిష్కారానికి నోచుకోకుండా ఉన్న ప్రజా సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని వారు ఎమ్మేల్యేకు విన్నవించామన్నారు. సమస్య ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని వాటిని యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు కృషి చేయాలని వేడుకున్నామన్నారు. కాగా పలు గ్రామాలు, వార్డుల్లో ఉన్న ప్రజా సమస్యలను లిఖిత పూర్వకంగా ఎమ్మెల్యేకు అందజేయగా ఆయన సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్, ఏఐటియూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు అజ్మీర్ హరిసింగ్ నాయక్, నాయకులు నారాయణరెడ్డి, సైదులు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

---

## సబితా రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 06):మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని సోమవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన జల్ పల్లి మున్సిపాలిటీ 18 వ వార్డు బిఆర్ఎస్ ఇన్చార్జి గుండు నర్సింగ్, గౌసుద్దీన్.ఈ సందర్భంగా నర్సింగ్ మాట్లాడుతూ. మహేశ్వరం నియోజకవర్గ ప్రజల కోసం అనునిత్యం అండగా ఉంటూ, వారి శ్రేయస్సుకై కృషి చేసే ఏకైక నాయకురాలు సబితా ఇంద్రారెడ్డి అని అన్నారు. ఎల్లవేళలా ప్రజల కోసం పాటుపడే నాయకురాలు సబితా ఇంద్రారెడ్డి వెంటే మేము ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ కాలనీ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

## కేటీఆర్ రోడ్‌షోకు తరలిన బిఆర్ఎస్ నేతలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 06):చేవెళ్ల పార్లమెంట్ లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నియోజకవర్గ పరిధి లోని షేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, మహేశ్వరం నియోజకవర్గంలో జరిగే కేటీఆర్ రోడ్ షో కార్నర్ మీటింగ్ కు జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజల అర్జున్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున బిఆర్ఎస్ నేతలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు జల్ పల్లి మున్సిపాలిటీ నుండి బీఆర్ఎస్ నేతలతో భారీ ఎత్తున బయలుదేరి కేటీఆర్ రోడ్ షో విజయవంతం చేస్తామని తెలిపారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాసాని జ్ఞానేశ్వర్ గెలిపే లక్ష్యంగా జల్ పల్లి బిఆర్ఎస్ నేతలు పనిచేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాట్రగడ్డ వాసు బాబు, సిద్దు, గౌసుద్దీన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు తాండూరు మండలంలో
# పైలెట్ రోహిత్ రెడ్డి పర్యటన

● బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సిరిగిరిపేట్ వీరేందర్ రెడ్డి





మండల అధ్యక్షులు
వీరేందర్ రెడ్డి

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మే 06): పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు తాండూరు మండల పరిధిలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరి పేట్ వీరేందర్‌రెడ్డి తెలిపారు. నారాయణపూర్, వీరిశెట్టిపల్లి, గోనూర్, శనేస్పూర్ ఎల్మకన్య కోనాపూర్, అంతారం బిజ్వార్, ఖాజాపూర్, అంతారం తాండ, సాయంత్రం చెంగోల్ చింతామణి పట్నం పర్వతాపూర్, బిల్కటూర్ చిట్టి ఘనపూర్ చంద్రవంచ కరణ్ కోట్ ఓగిపూర్ స్ట్రీట్ కార్నర్ సభ ఉంటుందన్నారు. తాండూరు మండల టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని తెలిపారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను
# పరిశీలించిన డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి



ధారూర్, మేజర్ న్యూస్ (మే 06): మండల పరిధిలోని కేరెల్లి,ధారూర్ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సోమవారం వికారాబాద్ డీఎస్పి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆయన తెలిపారు.వీరి వెంబడి సిఐ రామకృష్ణ, ఎస్సై వేణుగోపాల్ వున్నారు.

## కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

● ఎంపిటిసి రాములు



ప్రచారంచేస్తున్న నాయకులు

దోమ, మేజరన్యూస్ (మే 06): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కి ప్రతి ఒక్కరు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని బొంపల్లి ఎంపిటిసి రాగాపురం రాములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదని ఆయన అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ ఆహాయంలో అమలైన పథకాలు ఇప్పుడు అమలు కావడం లేదని చాలామందికి రైతుబంధు పడలేదని రైతు రుణమాఫీ చేయలేదని వేసవిలో సకాలంలో కనీసం నీటి సమస్య పరిష్కరించలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆయన అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమం సంగయ్య యాదవ్, వై. వెంకటయ్య, కే. రమేష్, మోయిన్ పాషా, పవన్ యాదవ్, డి వెంకటేష్,అనంత యాదవ్,ఆర్ జంగయ్య, టి శ్రీనివాస్, ఏ. మల్లేష్, గౌస్ భాయ్, బుక్క భాష,తదితరులు పాల్గొన్నారు.

## మైలారం గ్రామంలో కాంగ్రెస్ నాయకుల
# ఇంటింటికి ప్రచారం



దోమ, మేజర్‌న్యూస్ (మే 06): కాంగ్రెస్ పార్టీ ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని దోమ మండల పరిధిలో ని మైలారం గ్రామపంచాయతి జాంగిర్ సబ్ తండలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిటిసి రాముల నాయక్,కాంగ్రెస్ సీనియర్ మాజీ సర్పంచ్ రాజన్న,మాజీ ఎంపిటిసి గోవర్ధన్, నాయకులు రమణయ్య, రత్నయ్య, మాజీ వార్డ్ నెంబర్ అమలతా, యాదయ్య, ఎండి మదర్ పాషా,సండే మొగులయ్య, విజయ్, గజ్జల వెంకటయ్య, ఏం నరసింహులు, మంగ్య నాయక్ పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వరి పంటపై నూజివీడు సీడ్స్ లేమిటెడ్ కంపెనీ వారు అవగాహన



దోమ, మేజర్‌న్యూస్ (మే 06): దోమ మండలపరిధిలోని బడేంపల్లి గ్రామంలో శ్రీనివాస్ రెడ్డి మూడవత్ రమేష్ నాయక్ వ్యవసాయ క్షేత్రం లో నూజివీడు సీడ్స్ లేమిటెడ్ కంపెనీ వారు వరి పంట శ్రీ అన్నపూర్ణ ఎన్ పి 7373 రకం పై రైతులకు అవగాహనా కల్పించినారు. దీనిలో భాగంగా ఏ ఏస్ ఎం -సందీప్ , ఆర్ ఏం రాములు ,ఏ ఏస్ యం శ్రీకాంత్ రెడ్డి వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు. ఆర్ ఏంరాములు శ్రీ అన్నపూర్ణ ఎన్ పి -7373రకం 135నుండి 140 రోజులు పంట కాలం దీనికి తెగులను తట్టుకొనే అధిక గింజలు కలిగి మరియు అత్య అధిక దిగుబడి ఇచ్చే సన్న రకం అన్ని తెలిపారు.

# అభివృద్ధి కోసం బీసీ సామాజిక నేత జ్ఞానేశ్వర్

● కారు గుర్తుకే మన ఓటు.. భారీ మెజార్టీతో గెలిపించాలి

● తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి

ఆధ్వర్యంలో జుంటుపల్లి గ్రామంలో జోరుగా ప్రచారం



యాలాల మేజర్ న్యూస్ (మే 06): మండల పరిధిలోని జుంటుపల్లి పలు గ్రామలలో ఉపాధి కూలీలతో వినూత్న ప్రచారం నిర్వహించారు గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు పొందిన వారంతా కారు గుర్తుకే చేవేళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని గెలుపుకోసం సమక్షంలో తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి కృషి చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పేదల సంక్షేమానికి పెద్ద పీట వేసిందన్నారు.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో మోసం చేసిందని విమర్శించారు.పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి 93 కులాలను ఏకం చేసిన బీసీ ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుకోసం అందరు కారు గుర్తుకు ఓటేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కోయిల కొండ భీములు,మోహన్ రెడ్డి వెంకటయ్య గౌడ్, పకీరప్ప మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

● బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొత్త బలిజ రాజు



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 06): నేడు కుల్కచర్ల మండల కేంద్రంలోని పివిఆర్ గార్డెన్ లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొత్తబలిజ రాజు అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, యువజన సంఘాల నాయకులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్‌పై ప్రజల్లో వ్యతిరేకత

● మాజీ సర్పంచ్ కె.రాజిరెడ్డి



ఇంటింటికి ప్రచారంచేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దోమ, మేజర్‌న్యూస్ (మే 06): కారు గుర్తుకు ఓటేసి బిసి వర్గానికి చెందిన కాసాని ని గెలిపించాలని దోమ మాజీ సర్పంచ్ కె. రాజిరెడ్డి అన్నారు. ఆదివారం దోమ గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం పాల్గొని పార్టి నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి కారుకు ఓటువేసి జ్ఞానేశ్వర్ ను గెలిపించాలని కోరారు. మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య, కో ఆప్షన్ సభ్యులు ఖజా పాషా, పార్టి అధ్యక్షులు గోపాల్ గౌడ్, లు ప్రచారంలో పాల్గొని ఉచిత హామీల పేరిట అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పై ప్రజల్లో అప్పుడే వ్యతిరేకత వ్యక్తమవుతోంది అన్నారు. ప్రజల్లో కారు పార్టీ పై సానుకూలత కనబడు తుంది అని రాజిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ,డప్పు రమేష్,పకిర్ మైను,బండి సాయిలు,డప్పు యాదయ్య,కొస్నం చంద్ర రెడ్డి, చోటు,హర్షద్ డప్పుఅశోక్, నరేష్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్ధిక సహాయం అందించిన శరతన్న



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

దోమ, మేజర్ న్యూస్ (మే 06): దోమ మండలకేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన కేశముల బసమ్మ అనారోగ్య కారణాల వలనసోమవారం రోజు మరణించడం జరిగింది.ఈ విషయం తెలుసుకొని తాను అందుబాటులో లేని కారణంగా తన అనుచరుల ద్వారా వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి,ప్రగాఢ సానుభూతిని తెలిపిన కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలో హరీశ్వర్,శ్రీనివాస్, నవీన్,మహేష్,గణేష్, బాబు,బందయ్య, నవీన్,వినయ్, శేఖర్, నందీశ్వర్,మహేందర్, మహేష్,రాములు, అనంతయ్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసును ఛేదించిన కడ్తాల్ పోలీసులు

★మృతుడు బాలాపూర్ మండలం నాగర్‌గుల్ బాలాజీనగర్‌కు చెందిన రవీందర్‌గా గుర్తింపు ★ప్రియుడితో కలిసి కట్టుకున్న భర్తనే హత్యచేయించిన భార్య ★నిందితులను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 06): కడ్తాల్ మండలం మక్త మాధారం గేట్ సమీపంలో బటర్ ఫ్లై సిటీ వెంచర్‌లో గత నెల 30న లభ్యమైన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కేసును కడ్తాల్ పోలీసులు ఛేధించారు. మృతుడు రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం నాదర్‌గుల్ గ్రామం బాలాజీనగర్‌కు చెందిన తాండ్ర రవీందర్(45)గా గుర్తించినట్లు శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం రవీందర్ మృతికి గల కారణాలను శంషాబాద్ డిసిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించడం జరిగిందని కడ్తాల్ సి.ఐ శివప్రసాద్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం నాదర్‌గుల్‌కు చెందిన రవీందర్, గీత భార్యభర్తలు. రవీందర్ సెంట్రింగ్ పనులు చేస్తుండగా, గీత చింతల్ కుంట వద్ద విశాల్ మార్ట్‌లో సెక్యూరిటీ గార్డ్ గా పనిచేసేది. రవీందర్ తన సెంట్రింగ్ మెటీరియల్‌ను తరలించడానికి బాలాపూర్‌కు చెందిన కడారి యాదగిరి డిసిఎం వాహానాన్ని కిరాయికి తీసుకెళ్లేవాడని, ఈ క్రమంలో ఇద్దరి మధ్య స్నేహం కుదురింది. రవీందర్ భార్య గీత సెక్యూరిటీ గార్డ్ ఉద్యోగంతో పాటు వెస్టేజ్ అనే కంపెనీకి చెందిన ప్రొడక్ట్ ను సేల్స్ చేసేది. తన భార్య గీత చేస్తున్న సేల్స్ లో చేరితే మంచి లాభాలు వస్తాయని చెప్పి యాదగిరిని అందులో చేర్పించాడు. యాదగిరికి మృతుడు రవీందర్ భార్య గీతతో పరిచయమై, ఆ పరిచయం కాస్త అక్రమ సంబంధానికి దారితీసిందని పోలీసుల విచారణలో వెల్లడైనట్లు సి.ఐ వివరించారు. తన భార్య, యాదగిరి మధ్య అక్రమ సంబంధం తెలిసి రవీందర్ భార్యను తరుచు శారీరకంగా, మానసికంగా వేధించడం మొదలుపెట్టడంతో భర్త బాధలు భరించలేక ప్రియుడు యాదగిరితో కలిసి రవీందర్‌ను అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకున్నట్లు ఈ క్రమంలో గత నెల 29న రవీందర్ తన భార్య సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న విశాల్ మార్ట్ వద్దకు రాగా సమాచారాన్ని ప్రియుడు యాదగిరికి చేరవేసింది. ఇదే అదునుగా భావించిన యాదగిరి తన స్నేహితుడు బాలాపూర్ కు చెందిన మరో డిసిఎం వాహనం డ్రైవర్ చిత్రం అనిల్ కుమార్‌తో కలిసి విశాల్ మార్ట్ వద్దకు కారులో వచ్చారు. అక్కడున్న రవీందర్‌ను బలవంతంగా కారులోకి ఎక్కించుకుని బొంగులూర్ గేట్ వద్దకు తీసుకెళ్లారు. గీతకు అనిల్ కుమార్ ఫోన్ చేసి లైన్లోనె ఉంచి రవీందర్‌ను చిత్రహింసలకు గురిచేసి వీల్ రాడ్‌తో తలపై కొట్టగా అపస్మారకస్థితిలోకి వెళ్లాడు. మార్గం మధ్యలో బాలాపూర్ హెచ్ పి పెట్రోల్ పంపులో ప్లాస్టిక్ బాటిల్ లో లీటర్ పెట్రోల్ నింపుకుని కడ్తాల్ మండలంలోని మక్తమాదారం గేట్ బటర్ ఫ్లై సిటీ వెంచర్ వద్దకు చేరుకున్నారు. అక్కడ చెట్ల పొదలలో అతడిని పడవేసి వెంట తెచ్చిన పెట్రోల్ ను అతడి పై చల్లి నిప్పంటించినట్లు విచారణలో వెల్లడైనట్లు సి.ఐ తెలిపారు. మంటలతో స్పృహలోకి వచ్చిన రవీందర్ లేచి కొద్ది దూరం వెల్లి కుప్పకూలి పడి చనిపోయాడని వివరించారు. గత నెల 30న బటర్ ఫ్లై సిటీ వెంచర్ లో మృతదేహం పడివున్నట్లు మక్తమాధారం పంచాయతీ కార్యదర్శి నేనావత్ రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా మూడు బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దర్యాప్తులో భర్త రవీందర్ కనిపించడం లేదని రవీందర్ బావ రఘునందన్‌కు గీత ఫోన్‌లో సమాచారం ఇవ్వగా వెంటనే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని సూచించినప్పటికి గీత ఫిర్యాదు చేయలేదని, అనుమానం కలిగిన రఘునందన్ గీత వద్దకు వచ్చి నిలదీరియడంతో తన భర్త రవీందర్ కనిపించకుండా పోవడానికి యాదగిరిపై అనుమానం వ్యక్తం చేస్తూ గీత పోలీసులకు ఫిర్యాదు చేసిందని పేర్కొన్నారు. ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తులో భాగంగా సిసి టీవి వీడియో ఫుటేజ్, టెక్నికల్ డేటా ఆధారంగా నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా హత్య విషయం వెలుగులోకి వచ్చిందని సి.ఐ వివరించారు. డిసిపి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిందితులైన యాదగిరి,అనిల్ కుమార్,గీత లను అరెస్ట్ చేసి హత్యకు ఉపయెగించిన కారు, వీల్ రాడ్డు, 3సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకుని సోమవారం కోర్టులో హాజరుపర్చినట్లు సి.ఐ శివప్రసాద్ వివరించారు.

## ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన కేడి మహిళ





శంషాబాద్, మేజర్‌న్యూస్ (మే 06) : ప్రియుడు అతని మిత్రునితో కలిసి ఒక కేడీ మహిళ తన భర్తను దారుణంగా హత్య చేసిన మిస్టరీని చాకచక్యంగా పోలీసులు చేదించారు. శంషాబాద్ డీసీపీ పరిధిలోని కర్తాల్ మండలం మక్తమాదారం బటర్ఫ్లెయ్ వెంచర్‌లో కాలిన శవాన్ని గుర్తించి గ్రామ సెకరెటరీ పోలీసులకు సమాచాం ఇవ్వగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు నిరవహించారు. తాండ్ర రవీంద్ర తండ్రి చంద్రయ్య వయస్సు 45 సంవత్సరాల బాలాజినగర్ నాదర్‌గుల్ గ్రామం బాలాపూర్ మండల నివాసియైన వ్యక్తి వృత్తి సెంట్రింగ్ పని చేస్తుంటాడు. ఇతని భార్య తాండ్ర గీత 31సంవత్సరాలు ఈమె అక్రమ సంబందం పెట్టుకుని అడ్డుగావున్న తన భర్తను తొలగించుకోవాలని నెపంతో తన ప్రియుడైన కడారి యాదగిరి తండ్రి రాంచందర్ వయస్సు 38 వృత్తి డీసీఎం డ్రైవరుతో కలిసి పన్నాగం పన్ని ఈమె సెక్యూరిటీ గార్డుగా పనిచేసే విశాల్ మార్ట్ వద్దకు వచ్చి వేచి వుండగా సమాచారం తెలుసుకున్న కడారి యాదగిరి 29-04-24 రాత్రి 8 గంటలకు తన స్నేహితుడైన చిరతం అనిల్ కుమార్ వయస్సు 31బాలాపూర్ నివాసితో కలిసి మ్రుతుడు రవీంద్రను బలవంతంగా బెలెనో కారులో కిడ్నాప్ చేసీ అతి దారుణంగా కొట్టి హింసించి చింపి ఆనవాలు లేకుండా పెట్రోలు పోసి కిల్చి కర్తాల్ పోలీస్టేషన్ పరిధిలోని మక్తమాదారం గ్రామ శివారులోని బటర్ఫ్లైయ్ వెంచర్లో పడవేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రత్యేక బృందంతో దర్యాప్తుచేసి చేదించారు. నిందితులు కడారి యాదగిరి, అతని మిత్రుడు అనిల్, రవీంద్ర భార్య తాండ్ర గీతను అరస్టుచేసి కోర్టుకు తరళించారు. ఈ మిష్టరీని సైబరాబాద్ కమీష్నర్ అవినాష్ మహంతి పర్యవేక్షణలో శంషాబాద్ డీసీపీ నారాయణ రెడ్డి, ఎడీసీపీ రాంకుమార్‌ల ఆద్వర్యంలో ఏసీపీ రంగస్వామి షాద్‌నగర్ ఏసీపి ప్రత్యేక బృందంతో కేసును చేదించారు.

## గిరికొత్తపల్లిలో వైభవంగా వేణుగోపాలస్వామి కళ్యాణోత్సవం

★ముఖ్య అతిధిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎంపిటిసి, మాజీ సర్పంచ్‌లు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 06): మాడ్గుల మండలం గిరికొత్తపల్లి గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో సోమవారం వేణుగోపాలస్వామి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయనిర్వాహకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ ముఖ్య అతిధిగా హాజరై గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఆదిమల్ల పద్మశ్రీనివాస్, ఎంపిటిసి సభ్యురాలు బండారు సరితాబ్రహ్మంగౌడ్, ఆలయ చైర్మన్ , నిర్వాహకులు చిన్నమ్మ, వకులమ్మ, నిరంజన్, రాంరెడ్డి తదితరులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు స్వామివారి కళ్యాణోత్సవ అనంతరం మాజీ ఎమ్మెల్యే, స్థానిక ప్రజాప్రతినిధులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముద్దగౌని సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన యువత

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం ఎల్బీనగర్ నియోజకవర్గం మాజీ అధ్యక్షులు ఉద్యమకారుడు, లింగోజిగూడ వార్డ్‌కమిటి సభ్యుడు పోలగోని సాయి యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టి పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మదు యాష్కి గౌడ్, ఎల్బీనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ సమక్షంలో పార్టీలో చేరిన యువతకు వారు కండువాలు కప్పి ఆహ్వానించారు.

## లోక్‌సభ ఎన్నికల తర్వాత కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు ఖాయం

– యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పుల శేఖర్‌గౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 06): బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ప్రజల్లో విశ్వాసం కోల్పోయాయని, ఈనెల 13న జరిగే నాలుగోవిడత పార్లమెంట్ ఎన్నికల తీర్పుతో కేంద్రంలో రాహుల్‌గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పుల శేఖర్‌గౌడ్ అన్నారు. గడిచిన పదేండ్ల కాలంగా తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం, కేంద్రంలో బిజెపి ప్రభుత్వాలు పేద, మధ్యతరగతివర్గాలను పట్టించుకోకుండ కార్పొరెట్ సంస్థలు, బడా వ్యాపారులు, పెట్టుబడిదారుల ప్రయోజనాలకు పెద్దపీట వేశాయని విమర్శించారు. ఈ మేరకు మాడ్గుల మండలం అందుగుల గ్రామంలో కొప్పుల శేఖర్‌గౌడ్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తెలంగాణలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తున్నట్లు, ఈ పాలనకు అన్నివర్గాల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. అన్నివర్గాల ప్రజల ఆధరాభిమానాలతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులైన డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి, డాక్టర్‌మల్లు రవిలు భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించడం ఖాయమని శేఖర్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

## యువత క్రీడల్లో ప్రతిభ కనభర్చి గుర్తింపు తీసుకరావాలి

★బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రేవంత్‌రెడ్డి

★రూ.30 వేల ప్రైజ్ మనీ అందజేసిన రేవంత్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 06): యువత క్రీడల్లో ప్రతిభ కనభర్చి గుర్తింపు తీసుకరావాలని మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ వడ్డేపల్లి రేవంత్‌రెడ్డి అన్నారు. కందుకూరు మండలం అగర్‌మియాగూడ గ్రామంలోగత నెలనుండి జరుగుతున్న క్రికెట్ ప్రీమియర్‌లీగ్ సీజన్-07 ముగింపులో భాగంగా రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని విజయం సాధించిన జట్లకు బహుమతులను నాయకులతో కలిసి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు, మానసిక దృఢత్వం కలుగుతాయని అన్నారు. గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు. సోదరబావంతో కలిసిమెలిసి ఆటలు ఆడాలని పేర్కొన్నారు. క్రీడలలో గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు. విజేతగా నిలిచిన ఆర్‌సీబీ జట్టుకు రేవంత్‌రెడ్డి 30 వేల రూపాయల నగదు బహుమతి అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు సీఎస్‌కేకు ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి రూ.5 వేల రూపాయల నగదు బహుమతి అందజేశారు. టోర్నమెంట్ వెన్నంటి ప్రోత్సహించిన పెద్దలు లిక్కి జంగారెడ్డి, సీహెచ్ రవీందర్, నీరటి గణేష్, నీరటి పాండు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు ఖాయం

● మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ



ప్రచారం నిర్వహిస్తున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదండపురం సత్యనారాయణ

మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 6) :మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్రెడ్డి గెలుపు ఖాయమని మేడ్చల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదండపురం సత్యనారాయణ తెలిపారు. పేద ప్రజల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, పేద ప్రజల అభ్యున్నతి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మేడ్చల్ పట్టణంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంచుతూ కాంగ్రెస్ అభ్యర్థిని పట్నం సునీత రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఇంతవరకు కుల గణన ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. పెట్రోల్ వంట గ్యాస్ ధరలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విడిచిందని, మళ్లీ బీజేపీకి ఓటు వేయాలంటూ ఏ మొహం పెట్టుకొని వస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వం అని, పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కుల గణన చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు. రుణమాఫీ, రైతుబంధు పథకాలను కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. సుస్థిర పాలన కావాలంటే కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత రెడ్డిని గెలిపించాలని సత్యనారాయణ కోరారు. పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడడమే కాకుండా కార్యకర్తలందరికీ అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి కౌన్సిలర్లు మణికంఠ, రాజు పలు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పాలేపల్లి క్రికెట్ లీగ్ సీజన్ 4 విజేతకు బహుమతి అందించిన శరతన్న



దోమ, మేజర్న్యూస్ (మే 06)ః పరిగి నియోజక వర్గం,దోమ మండలపరిధిలో ని పాలేపల్లిగ్రామంలో పాలేపల్లి క్రికెట్ లీగ్ 2024, జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 4 గత పది రోజులుగా 32 జట్లు తలపడగా ఫైనల్ లో శివారెడ్డిపల్లి వర్సెస్ మహమ్మదాబాద్ జట్లు తలపడగా విజేతగా నిలిచిన మహమ్మదాబాద్, రన్నర్ ఆఫ్ గా నిలిచిన శివారెడ్డిపల్లి జట్లకు ట్రోఫీని నగదు బహుమతిని అందజేసిన కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పోరాల అనంతయ్య, దోమ మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శివ రెడ్డి పల్లి జి. శ్రీకాంత్ రెడ్డి.తిరుపతయ్యతదితరులు పాల్గొన్నారు.

## మాదిగల మద్దతుతో కొండా గెలుపు తథ్యం

మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ మాదిగ



వికారాబాద్, మేజర్న్యూస్ (మే 06)ః
చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థి అయిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలిచే విధంగా మాదిగ మాదిగ ఉప కులాలు భారతీయ జనతా పార్టీ గుర్తు అయిన కమలం పువ్వు పై ఓటేసి ఘనమైన మెజార్టీతో గెలిపించాలని నేడు వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండలంలోని ఫుల్ మద్ది ఎర్రవల్లి మదనపల్లి వివిధ గ్రామాలలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల ఇంటింటి ప్రచారం. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తానేం నరసింహ మాదిగ ఎమ్మార్పీఎస్ వికారాబాద్ మండల నాయకులు శ్రీనివాస్, రవీందర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

ఎంపిటిసి గౌసోద్దిన్, రైతు బందు ప్రెసిడెంట్ హరిమోహన్ రెడ్డి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ దుర్గయ్యలను కాంగ్రెస్‌లోకి ఆహ్వానించిన స్పీకర్



కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు

వికారాబాద్, మేజర్ న్యూస్ (మే 06)ః
వికారాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సిద్దులూరు గ్రామం ఎంపిటిసి గౌసోద్దీన్, రైతుబంధు ప్రెసిడెంట్ హరి మోహన్ రెడ్డి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ దుర్గయ్య, విలేజ్ పార్టీ ప్రెసిడెంట్ గౌస్ ఉద్దీన్, మైనారిటీ ప్రెసిడెంట్ చోటేమియా మరియు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అబ్బు, అనంతయ్య, మల్లయ్య జంగయ్య, నందమయ్య, సందనెల్లి మల్లయ్య, మొగులయ్య, గోపాల్, శ్రీనివాస్, హనుమంతయ్య, అనంతయ్యలు బిఆర్ఎస్ పార్టీని వీడి వికారాబాద్ నియోజక వర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల అధ్యక్షులు రాజశేఖర్కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించగా, పార్టీలో చేరిన వారికి వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రసాద్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

## నాగారం వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన పిఏసిఎస్ చైర్మెన్ సత్యనారాయణ రెడ్డి



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న చైర్మన్ సత్యనారాయణ రెడ్డి

ధారూర్, మేజర్ న్యూస్ (మే 06)ః మండల పరిధిలోని పిఏసిఎస్ నాగారం వరి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం పిఏసిఎస్ చైర్మెన్ సత్యనారాయణ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో హమాలీ సమస్యలు వున్నాయని రైతులు చైర్మెన్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించారు.కొనుగోలు కేంద్రంలో తూకం ఎలా జరుగుతుంది. సమస్యలు ఏమైనా ఉన్నాయా,బార్ధాన్ వచ్చాయా అని సెంటర్ ఇన్చార్జిని అడిగి తెలుసుకున్నారు.

## ఓట్ల కోసం నేతల పాట్లు

గడ్డాలు గీస్తూ, చాయ్‌లు అమ్ముతూ తిప్పలు



మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 6) :ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు రాజకీయ నాయకులు పడరాని పాట్లు పడుతున్నారు. కొన్ని పార్టీలకు చెందిన నాయకులు గడ్డాలు గీస్తూ ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తుండగా మరికొందరు నేతలు ఛాయిలు అమ్ముతూ ఓటర్ల దృష్టిలో పడేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. మేడ్చల్ మండలంలోని గుండ్లపోచం పల్లిలో బీఆర్ఎస్ నాయకులు చాయి అమ్ముతున్నారు. గుండ్లపోచంపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ కౌన్సిలర్లు బాలరాజు, హేమంత్ రెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చాయిలు అమ్ముతూ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకుల మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలే రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపిస్తాయని వారు పేర్కొన్నారు

**గడ్డం గీసిన చీర్ల రమేష్** :కాంగ్రెస్ నాయకులు సైతం మేడ్చల్ పట్టణంలో వినూత్నంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మేడ్చల్ పురపాలక సంఘం వైస్ చైర్మన్ చీర్ల రమేష్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓ కటింగ్ దుకాణంలో గడ్డం గీసి వినూత్న పద్ధతిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మేడ్చల్ పురపాలక సంఘం మాజీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ పురపాలక సంఘం వైస్ చైర్మన్ రమేష్ బట్టలకు ఐరన్ చేసి ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు.



## బొంపల్లిలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



దోమ, మేజర్న్యూస్ (మే 06)ః దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగాకాంగ్రెస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ ఈ నెల 13 న జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బొంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు రిటైర్డ్ ఏఎస్ఐ అంతిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గందె రాములు ,కోళ్ల సురేష్, మాజీ ఎంపిటిసి వెంకట్, నరసింహ రెడ్డి, మల్లారెడ్డి,బోయిని చంద్రశేఖర్,రాము,భాస్కర్, బషీర్, హైమద్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు భద్రత – భరోసా కల్పించడమే మా లక్ష్యం

● ఓటర్లను చైతన్య పరచడానికే పొలుసుల ఫ్లాగ్ మార్చ్

● కీసర సిఐ వెంకటయ్య





కీసర,మేజర్ న్యూస్(మే,06): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలను, ఓటర్లను చైతన్యం పరచడానికే పోలీసుల ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కీసర సీఐ వెంకటయ్య తెలిపారు. సోమవారం కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారం మున్సిపల్ రాంపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాల పోలింగ్ స్టేషన్ స్థానాల వద్ద నుండి కర్ణాటక రిజర్వ్ పోలీస్,పెట్రోల్ మొబైల్ ఫోర్స్, ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటయ్య మాట్లాడుతూ... ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలీస్ బలగాలను, ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసిందని, మద్యం ,డబ్బు అక్రమ రవాణాను అరికట్టడానికి కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో, మున్సిపల్ లోని అన్ని కాలనీలలో ముమ్మరంగా తనిఖీలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ప్రజలకు భద్రత,భరోసా,ఆత్మ విశ్వాసం పెంపొందించేందుకు, మరియు లోక్ సభ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు, ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, సెక్టార్ సబ్ ఇన్స్పెక్టర్ రాజ శేఖర్ రాంపల్లి వాసులకు ఎల్లవేళలా పోలీసులు తోడుంటారని,ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించేందుకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో.. పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఓటమి ఖాయమేనా ?

- కేటీఆర్ తో పాటు ఎంపీ అభ్యర్థి రాగి లక్ష్మారెడ్డి రాకపోవడంతో అయోమయం...!
- పైకి గద్గదా స్వరం... లోలోపల ఓటమి భయం
- క్రమక్రమంగా కారు దిగిన కీలక నేతలు
- అదరగోడుతున్న హస్తం పార్టీ తమ అభ్యర్థిని గెలిపించుకోవాలని బీఆర్ఎస్ పార్టీ
- ఏకపక్ష నిర్ణయాలే.... నియంతృత్వ పోకడలే బీఆర్ఎస్ పార్టీ పతనానికి కారణమా ?
- ఓటమి భయంతో నైరాశ్యంలో క్యాడర్
- దేశంలోనే అతిపెద్ద మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గానికి బాస్ ఎవరు...?



బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 6) :పైన పటారం... లోన లోటారం అనే నానుడి ప్రస్తుతం మంత్రి మల్లారెడ్డికి సరిగ్గా సరిపోతుందేమో..! మాటల్లో మేక పోతు గాంభీర్యం.. చేతల్లో అంద రిపైనా అపన మ్మకం అన్న చందంగా మారిం ది. పోలింగ్ సమీపిస్తున్న కొద్దీ సొంత ఇలాఖా.. అదీ సొంత పార్టీలో జరుగుతున్న పరిణామాలు ఆయనకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నట్టు తెలుస్తోంది. మొదట్నుంచీ ఏకపక్ష నిర్ణయాలు.. ఒంటెద్దు పోకడలతో వ్యవహరించిన మల్లారెడ్డి.. ఇప్పుడు ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో తెలియక అయోమయంలో పడిపోయి ఏ ఎండకు ఆ గొడుగు పడుతున్నట్లు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ, బీజేపీ పార్టీలతో టచ్ లో ఉన్నట్లు అనేక విమర్శలు వినిపించాయి. ఇప్పటికే పార్టీ నుంచి అనేక మంది వీడటం.. ఉన్నవాళ్లూ అసంతృప్తితో అంటీముట్టనట్లు వ్యవహరించడం.. వెరసి క్యాడర్ లో నిరాశ నిస్పృహలకు దారితీస్తోంది.

**ఏకపక్ష నిర్ణయాలు.... నియంతృత్వ పోకడలే కారణమా ? :**

చామకూర మల్లారెడ్డి కష్టపడ్డ, పాలమ్మిన, పూలమ్మిన అంటూ ఎక్కడికి వెళ్లినా ఇదే రొటీన్ డైలాగ్ చెప్తుంటారు. పైకి నవ్వుతూ కనిపించే మల్లారెడ్డి లోపల మాత్రం నియంతృత్వ విధానాలతో ఉంటాడని కార్యకర్తలు అంటున్నారు. రాజకీయాలపై ఏ మాత్రం అవగాహన లేని మల్లారెడ్డి టీడీపీ ద్వారా రాజకీయ ప్రవేశం చేసి గులాబీ గూటికి చేరుకుని అనంతరం తన ధనబలంతో సిట్టింగ్ ఎమ్మెల్యేను కాదని మేడ్చల్ ఎమ్మెల్యే సీటు సాధించి కేసీఆర్ క్యాబినెట్ లో మంత్రి అయ్యాడు. అక్కడ నుండి నేటి వరకు పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలంటే లెక్కలేని తనంతో వ్యవహరిస్తారానే అపవాదు మల్లారెడ్డిపై ఉంది. పార్టీలో ఏది చేయాలన్న పార్టీ కార్యకర్తలు, నాయకులతో ఎప్పుడూ చర్చించకుండానే ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటారని నియంతృత్వ విధానాలు అమలు చేస్తాడని నాయకులు వాపోతున్నారు.

**కేటీఆర్‌తో పాటు ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిలు రాకపోవడంతో అయోమయం...!:**

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిలు గత శనివారం తమ నాయకుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థి లక్ష్మారెడ్డి లను చూడడాని ఏర్పాటు చేసిన రోడ్ షో కు పెద్ద ఎత్తున



గత శనివారం నిర్వహించిన రోడ్ షోలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న మాజీ కార్మిక శాఖ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యుల మల్లారెడ్డి, (ఫైల్ ఫోటో)

బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని పూర్తి బాధ్యత తీసుకున్న మాజీ కార్మిక శాఖ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కేటీఆర్, రాగిడి లక్ష్మారెడ్డిలు రాకున్నా పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని విజయవంతం చేసినా... పార్టీ శ్రేణుల్లో మాత్రం ఎంతో కొంత అయోమయం నెలకొందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**ఓటమి భయంతో నైరాశ్యంలో క్యాడర్ :**

మేడ్చల్ నియోజకవర్గంలో బలమైన శక్తిగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ మల్లారెడ్డి



గత శనివారం నిర్వహించిన రోడ్ షోలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు (ఫైల్ ఫోటోలు)

ఒంటేత్తు పోకడల కారణంగా పార్టీ నుండి రోజు రోజుకు క్యాడర్ హస్తం గూటికి చేరుతుంది. మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్ర రెడ్డి, బోడుప్పల్ కార్పొరేషన్ కు చెందిన ఐదుగురు కార్పొరేటర్లు, ఘట్కేసర్ మున్సిపల్ కౌన్సిలర్లు, జవహర్ నగర్ కార్పొరేటర్లు, నియోజకవర్గానికి చెందిన సర్పంచ్లు, ఎంపీటీసీలు, రైతు బంధు చైర్మన్లు, సహకార బ్యాంకు చైర్మన్లు, డైరెక్టర్లు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల ప్రతినిధులు, తెలంగాణ ఉద్యమ నాయకులు, కుల సంఘాల నాయకులు ఇలా చెప్పుకుంటుపోతే బీఆర్ఎస్ పై కోపంతో కొంతమంది రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కొద్దో గొప్పో స్థాయి కలిగిన నేతలు, కార్యకర్తలు సైతం కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందనే ఊపుతో కాంగ్రెస్‌లో చేరుతున్నారు.

**దేశంలోనే అతిపెద్ద మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం :**

అధిక ఓటర్లు కలిగి ఉన్న నియోజకవర్గంగా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గానికి పేరుంది. ఇందులో మేడ్చల్ నియోజకవర్గంలో ఆరు లక్షల 65 వేల 979 మంది, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఏడు లక్షల 24 వేల 992 మంది ఓటర్లు ఉండగా ఎల్బీనగర్ నియోజక వర్గంలో ఆరు లక్షల నాలుగు వేల 763 మంది మల్కాజిగిరి నియోజకవర్గంలో ఐదు లక్షల ఎనిమిది వేల 48 మంది, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఐదు లక్షల ఎనిమిది వేల యాభై రెండు మంది, కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో నాలుగు లక్షల ఎనభై రెండు వేల 56 మంది ఓటర్లు ఉన్నారు. ఉండగా ఈ మధ్య కాలంలో 51,179 మంది కొత్త ఓటర్లు తమ పేరును నమోదు చేసుకున్నారు. ఇందులో మేడ్చల్ నియోజకవర్గంలో 7,789, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 12,233, కూకట్ పల్లిలో 10,177 మంది, మల్కాజిగిరిలో 8,512 మంది, ఉప్పల్ లో 7,418 మంది ఎల్బీనగర్ లో 4,313 మంది కంటోన్మెంట్లో 1,646 మంది కొత్తగా తమ పేర్లను నమోదు చేసుకున్నారు.

# ప్రభుత్వ భూమిలోని అక్రమ లేఅవుట్ల రిజిస్ట్రేషన్లు నిలిపివేయాలి : కొమ్ము సుధాకర్

- సర్వేనెంబర్ 112, 113 క్రయవిక్రయాలు చేయొద్దని జిల్లా కలెక్టర్ ఫిర్యాదు

మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 6) :మేడ్చల్ మండలంలోని డబిల్ పూర్ గ్రామంలో గల సర్వే నంబర్ 112, 113లో గల ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన అక్రమ లేఅవుట్లో ఉన్న భూమిని ఎవరి పేరు పైన రిజిస్ట్రేషన్ చేయవద్దని డబిల్ పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమ్ము సుధాకర్ జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదు పత్రంలో కోరారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని లే అవుట్లు చేసి విక్రయిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ లేఔట్ కు హెచ్ఎండిఏ నుంచి గాని గ్రామ పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు లేవని ఆయన ఆరోపించారు. ఇందులో అమ్మిన ప్లాట్ల రిజిస్ట్రేషన్ రద్దు చేసి, అక్రమంగా లేఔట్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి ఇచ్చిన ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నారు.



తేది : 06-05-2024

శ్రీ యుత గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ గారికి,
మేడ్చల్ – మల్కాజగిరి జిల్లా

అర్యా,

విషయం : మేడ్చల్ మండలము – డబిల్పూర్ గ్రామంలోని సర్వే నెంబర్లు 112,113 యొక్క అక్రమ లే – అవుట్ గురించి.

[illegible]

గమనిక : ఇందువెంట లే – అవుట్ ప్రతిని జత పరచడమైనది.

ఇట్లు

(కె. సుధాకర్ రావు)

## ఘనంగా బీరప్ప కళ్యాణోత్సవం

- పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు
- అన్ని రాజకీయ పార్టీ నేతల హాజరు

మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 6) :మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని గిర్మాపూర్ గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా బీరప్ప కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం సైతం కళ్యాణోత్సవాన్ని వైబోపెతంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవానికి గిర్మాపూర్ గ్రామం తో పాటు ఇతర గ్రామాల నుంచి సైతం భక్తులు పెద్ద సంఖ్యలు హాజరయ్యారు.

